విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

ఆదివారం 09 నవంబరు 2025 8 పేజీలు

రోడ్లపై వ్యాపారం
ప్రయాణికుల అవస్థలు

- అడిగే నాథుడు లేడు
- చోద్యం చూస్తున్న పంచాయతీ అధికారులు

విశాలాంధ్ర - గోపాలపురం : వ్యాపారం పేరుతో రోడ్లపైకి వచ్చి ప్రజలను ప్రయాణికులను పలు ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యాపారుల వైఖరి ప్రశ్నించేవాడు లేడుగా, మాకేంటి అన్న చందంగా ఉంది. వివరాల్లోకి వెళితే ▶మిగతా 2లో..

బెల్ట్ బాదుడు...!

- షాపులలో జోరుగా మద్యం
- రేయింబవళ్ళు అందుబాటులో
- అధిక ధరలకు విక్రయాలు
- సీసాలపై లేబుల్ తీసేసి అమ్మకాలు

విశాలాంధ్ర-లింగపాలెం: కల్తీ మద్యం అనే ఆరోపణలు వస్తున్నా, ఉన్న మద్యం షాపులపై రాష్ట్రస్థాయిలో ఆందోళనలు నెలకొన్నా చింతలపూడి ఎక్సైజ్ పరిధిలో బెల్ట్ షాపులలో మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. లింగపాలెం జూబ్లీ నగర్‌లో ఇటీవల జరిగిన భారతి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడటానికి డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని ఈ సమయంలో డ్రైవర్ మద్యం సేవించి బస్సు నడుపుతున్నాడని పోలీసులే ఆరోపణలు చేస్తున్న సంగతి తెలిసిందే.బెల్ట్ షాపులలో 24 గంటలు మద్యాన్ని అందుబాటులో ఉంచుతున్నారు.బెల్టు షాపులకు సంబంధించి ఎవరికి వెళ్లే మామూలు వారికి వెళ్ళటంతో అధికారులు నోరు మెదపటం లేదనే విమర్శలు తీవ్రంగా ఉన్నాయి.బెల్ట్ షాపులలో రాత్రి పొద్దు పోయాక మద్యం సేవించి జోరుగా వాహనాలు నడపటం, గ్రామాలలో అనేకమంది మద్యం ప్రియులు అల్లర్లు చేస్తున్నారు. బెల్ట్ షాపులలో మద్యం సీసాలపై లేబుల్ తీసేసి విక్రయాలు జరపటం పలు అనుమానాలకు తావిస్తోంది. లేబుల్ తీసేయటంతో ఇది ▶మిగతా 2లో..

లేబుల్ తీసేసిన బాటిళ్లు

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి
కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ నడక, సైక్లింగ్, యోగాకు కొంత సమయం కేటాయించాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఫిట్ ఇండియాలో భాగంగా శనివారం కలెక్టర్ భీమవరం విష్ణు విద్యా సంస్థల వద్ద "ఫిట్ ఇండియా - సైక్లోథాన్" కార్యక్రమానికి జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ▶మిగతా 2లో..

ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది
కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

విశాలాంధ్ర - కాకినాడ : తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీని అందించి ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. శనివారం కొత్తపేట మండలం కొత్తపేట గ్రామంలో తుఫాన్ ప్రభావంతో నేలకొరిగిన వరి, అరటితోటలను ఆయన అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మొంథా తుఫాన్ ప్రభావంతో వరి, అరటి తోటల రైతాంగానికి నష్టం వాటిల్లిందన్నారు. వీటిని పరిశీలించేందుకు మంగళవారం కేంద్ర బృందం రానున్నదని తెలిపారు.

తుఫాన్ ధాటికి జిల్లాలోని అనేక మండలాల్లో వరి తడిసిపోయి, పండిన పంట నీటమునిగిందన్నారు. అరటి తోటలు తీవ్రమైన గాలుల వల్ల విరిగి నేలకొరిగి పంటకు నష్టం సంభవించిందన్నారు. జిల్లా వ్యవసాయ ఉద్యాన శాఖలు ▶మిగతా 4లో..

నేడు పారిశుద్ధ్య కార్మికుల సామూహికదీక్ష

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం పురపాలక సంఘంలో పారిశుద్ధ్య కార్మికులు ఉద్యమ బవుటా ఎగురవేసేందుకు కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. నవంబర్ ఒకటి నుంచి తమపై సమ్మె దెబ్బ పడినా గడిచిన నాలుగు రోజులుగా ప్రజా పారిశుద్ధ్యం కుంటుపడటంతో తమ నాయకత్వం పిలుపుతో పారిశుద్ధ్య కార్మికులు స్వచ్ఛంద సేవలకు అరుదెంచి నాలుగు రోజులుగా సేవలందించారు. దీనిపై కొందరు వక్రభాష్యం పలకడం చాలా బాధాకరమని ఏఐటియుసి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కే సత్తిబాబు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నవంబర్ 9న పారిశుద్ధ్య కార్మికులు ▶మిగతా 2లో..

తపాలా శాఖలో ఈ కామర్స్ సేవలు

- 24 గంటల్లో పార్సిల్స్ బట్వాడా
- పెనుమార్పులతో 8 రకాల సేవలు

తపాలా శాఖలో త్వరలో పెను మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. ముఖ్యంగా ఈ కామర్స్ తరహాలో సత్వర బట్వాడ సేవలు ప్రారంభించేందుకు తపాలా శాఖ సన్నద్ధమవుతోంది. మరుసటి రోజు అందించడం (నెక్స్ట్ డే డెలివరీ) పేరుతో వచ్చే కొత్త సంవత్సరం జనవరి నుంచి తపాలా శాఖ సేవలు అందించబోతోంది.

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: ప్రస్తుతం ప్రైవేట్ ఈ కామర్స్ వేగంగా సర్వీసులు అందిస్తూ మంచి లాభాల బాటలో ఉన్న విషయం తెలిసిందే.ప్రధానంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో ఆన్ లైన్ లావా దేవీలు అధికమయ్యాయి. నిత్యావసర వస్తువులు మొదలుకొని, అత్యవసర వస్తువులు, విలాసవంతమైన వస్తువుల వరకు ఈ కామర్స్‌లోనే కొనుగోలు చేస్తున్నారు. చివరికి చెత్త ఊడ్చే పరికరం నుంచి ఆరోగ్య పరీక్షలు చేసే మిషన్లు వరకు ఆన్ లైన్లో ఆర్డర్లు ఇచ్చేసి, ఇంటి వద్ద నుంచే అన్నీ పొందుతున్నారు.ఇదివరకు ఉత్తరాల బట్వాడా,రిజిస్టర్ పోస్టులు, ఇతర సేవలకు మాత్రమే పరిమితమైన తపాల శాఖ ఈ కామర్స్ సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో పూర్తిగా వెనుకబడిపోయింది. దీంతో నష్టాలు అధికమై తపాల శాఖ సిబ్బందికి వేతనాలు చెల్లించడమే గగనం అయిపోయింది. ఈ నేపథ్యంలో తపాలా శాఖ పలుమార్పులకు శ్రీకారం చుట్ట నున్నది. ఇందులో భాగంగా ఈ కామర్స్ సేవల తరహాలోనే తపాలా శాఖలో సేవలందించేందుకు సన్నద్ధమవుతోంది. ఈ మేరకు ఇటీవల కేంద్రమంత్రి జ్యోతి రాధిత్య సింధియా మీడియాకు వెల్లడించడం తెలిసిందే.

జనవరి నుంచి అందుబాటులోకి

ఇప్పటివరకు తపాలా శాఖ ద్వారా ఏదైనా ఉత్తరం లేదా పార్సిల్స్‌ను స్పీడ్ పోస్ట్ డెలివరీ కావడానికి మూడు నుంచి ఐదు రోజుల వరకు సమయం పడుతోంది. కానీ ఇంతకంటే వేగంగా ఇకపై కేవలం 24 గంటల నుంచి 48 గంటలలోగా తపాలా శాఖ ద్వారా డెలివరీ చేయడానికి చురుగ్గా ఏర్పాట్లు సాగుతున్నట్లు తెలుస్తోంది.ప్రధానంగా వచ్చే ఏడాది జనవరి నుంచి ఈ తరహా సేవలు అందుబాటులోకి తేవడానికి తపాలా శాఖ కృత నిశ్చయంతో ఉన్నట్లు సమాచారం.

పట్టణం నుంచి పల్లెల వరకు

ప్రస్తుతం తపాలా శాఖ పోస్టల్ రికరింగ్ డిపాజిట్లు, పొదుపు తదితర సేవల విషయంలో దేశవ్యాప్తంగా గ్రామీణ స్థాయి నుండి నగరాల వరకు మంచి గుర్తింపు పొంది నమ్మకంతో స్థానికంగానే విస్తృత స్థాయిలో సేవలందిస్తూ నడుస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వరంగ సంస్థగా దశాబ్దాలుగా ప్రజలలో నమ్మకం కలిగి ఉన్న అతిపెద్ద వ్యవస్థలలో ఒకటిగా తపాలా శాఖకు గుర్తింపు ఉందనేది జగమెరిగిన సత్యం. అలాంటి తపాలా శాఖకు గ్రామీణ స్థాయి నుండి పట్టణాల స్థాయి వరకు మద్దతు ఉండడం కూడా ఆ శాఖకు కలిసి వచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. అలాంటి పరిస్థితులలో తపాలా శాఖ తన సేవలను విస్తరింపచేయడం వలన ప్రజల మద్దతు అధికంగా ▶మిగతా 4లో..

క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలని ఇంపీరియల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నరేష్ అన్నారు. గణపవరం మండలం సరిపల్లె గ్రామంలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం కార్తీక వన

సమారాధన కార్యక్రమం గణపవరం పిఎంపి అసోసియేషన్ అధ్యక్షులు మండా సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగింది. క్యాన్సర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఇంపీరియల్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అవినాష్, డాక్టర్ శ్రీజ ,రాష్ట్ర పీఎంపీ అధ్యక్షులు టి. ప్రభాకర్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నిడమర్తి జయసూర్య,జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విబిటి రాజు, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు ఏఆర్‌కె పరమేశ్వర్లు, చిట్టి సుభాష్, జయరాం, సిహెచ్ నరసింహమూర్తి, వి. శివ శ్రీనివాసరావు, సంకు శ్రీను, జి. శ్రీను, గణేష్, మస్తాన్ వల్లి, బాల బాలాజీ, ఎ. సత్యనారాయణ, ఆలీ హాస్పటల్ సిబ్బంది పీఎంపీ సభ్యులు పాల్గొన్నారు.

25 మందికి కుట్టు మిషన్లు అందజేత

విశాలాంధ్ర -భీమవరంటౌన్ : మహిళలు స్వయం కృషితో ఆర్థికంగా ఎదగాలన్న రాజ్ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశ్యంతో ఉచితంగా కుట్టు మిషన్లు అందించడం గొప్ప విశేషమని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి న్యూటన్, దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా

సుందర్ కుమార్ అన్నారు. భీమవరం గునుపూడిలో రాజ్ ట్రస్ట్ చైర్మన్ గంటా రాజ్ కుమార్ సహకారంతో 25 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందించారు. వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు 2900 మిషన్లు అందించారని, డిసెంబర్ లోపు 3 వేల కుట్టు మిషన్లు అందించాలని సంకల్పంతో ఉన్నామని అన్నారు. రాజ్ ట్రస్ట్ చైర్మన్ గంటా రాజ్ కుమార్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం ఉచితంగా కుట్టు మిషన్ల ను అర్హత ఆధారంగా అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో దిగుమర్తి ఆనంద్, రాజ్ ట్రస్ట్ ట్రైనర్ ఇందు, ఎస్ మహేష్, గంటా పాల్ రోనాల్డ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు 'స్వేచ్ఛ ఫర్ లిటిల్ బర్డ్స్'

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండలం పెన్నాడలోని భీమవరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పడాల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో

పాలకోడేరు మండలం శృంగ వృక్షం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు స్వేచ్ఛ ఫర్ లిటిల్ బర్డ్స్ అనే కార్యక్రమంలో భాగంగా సేఫ్ టచ్ అండ్ అన్ సేఫ్ టచ్, సేఫ్టీ రూల్స్, ఇంటర్నెట్ సేఫ్టీ, పోక్సో యాక్ట్ 2012 తదితర అంశాలపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గత విద్యా సంవత్సరంలో ఈ స్వేచ్ఛ ఫర్ లిటిల్ బర్డ్స్ కార్యక్రమం భీమవరం మరియు వీరవాసరం మండలాల్లో సుమారు 110 పాఠశాలల్లో నిర్వహించి 12,000 మందికి పైగా విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు పడాల చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ ఆకుల మౌనిక తెలిపారు. ఈ కార్యక్రమంలో పడాల చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ ఆకుల మౌనిక, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఏ బి ఎస్ ఆర్ మనోహర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రద్ధ వహించాలి

(1వ పేజీ తరువాయి)

సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా నేడు "ఫిట్ ఇండియా - సైక్లోథాన్" సైకిల్ ర్యాలీని నిర్వ హించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. జిల్లా అధికారులు, సిబ్బంది విధుల నిర్వహణలో ఒత్తిడికి గురవుతారని, ఒత్తిడిని తగ్గించుకోవ డానికి నడక, 2కె రన్, యోగ, సైక్లింగ్ వంటి కార్యక్రమా లను ప్రతినెల ఒక రోజున నిర్వహిస్తామన్నారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి మాట్లాడుతూ కలెక్టర్ సూచనలపై ప్రతి నెల ఒకరోజు నడక, సైక్లింగ్, యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అధికారులు, సిబ్బందికి మంచి ఆరోగ్యం కలుగుతుంద న్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవా లన్నారు. అనంతరం ర్యాలీ విష్ణు విద్యా సంస్థల నుండి జువ్వలపాలెం అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు ఐదు కిలోమీటర్ల మేర కొనసాగింది. కార్యక్రమంలో ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, డిఆర్ఓ బి.శివన్నా రాయణ రెడ్డి, ఆర్డీఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఎ.రాంబాబు, డిఇఓ ఈ.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

దీక్ష

(1వ పేజీ తరువాయి)

అందరూ ఉద్యమ బావుటా ఎగురవేసి ఒక రోజు సామూహిక దీక్ష చేపట్టాలని నిర్ణయించారు. ప్రభుత్వం, పాలక మండలి, కమిషనర్ అందరూ కలిసి మాట్లాడి పీహెచ్ వర్కర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, వేతన బకాయిలు చెల్లించాలని, నాన్ పిహెచ్ వర్కర్ల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిశీలించాలని డిమాండ్ చేశారు. సమ్మె నోటీసులో అంశాలను చర్చించి పరిష్కరించాలని కోరుతున్నామని కె.సత్తిబాబు పత్రికా ప్రకటనలో తెలిపారు.

బాదుడు

(1వ పేజీ తరువాయి)

మంచి మద్యమా? కల్తీ మద్యమా? ఏం జరుగుతుందనే ప్రశ్న నెలకొంది. బెల్ట్‌షాపులలో క్వార్టర్ బాటిల్‌కు పరిస్థితులను బట్టి అధిక ధరకు విక్రయాలు చేస్తున్నారు. సందర్భాన్ని బట్టి క్వార్టర్కు రూ.50 నుంచి రూ.100 అధిక ధర వసూలు చేస్తున్న సంఘటనలు ఉన్నాయి. మద్యం లైసెన్స్ షాపుల నుంచి బెల్ట్ షాపులకు మందు విక్రయాలు చేసేటప్పుడు దుకాణ యజమానులు అధిక ధరకు బెల్ట్ షాపులకు విక్రయిస్తున్నారు. దీంతో బెల్ట్ షాపుల నిర్వాహకులు ఇష్టానుసారంగా వీటిని విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. దీనివల్ల అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందు లతో సతమతమవు తున్నారు. మేజర్ పంచా యతీ ధర్మాజీగూడెంలో షిరిడి సాయిబాబా ఆలయం పక్కనే బస్టాండ్ వద్ద రేయింబవళ్లు బెల్ట్ షాపు ద్వారా మద్యం విక్రయాలు జరుగుతున్నాయి.దీనిని నివారించే వారికి ఫిర్యాదు చేస్తే బెల్ట్ షాపులు అమ్ముకుంటే మీకేంటంటూ తమ హెూదాను విస్మరించి ప్రశ్నిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.ఇక్కడ బెల్ట్ షాపు విక్రయాలు చేసేందుకు దళారి నాయకుడిగా ఉన్న వ్యక్తికి హెూదా గల వ్యక్తులు అనుమతులు ఇవ్వటంతో ఈమద్యం షాపులో హద్దు, అదుపు లేకుండా మద్యం వ్యాపారం సాగుతున్నది. మద్యం తాగిన కొందరు ఈప్రాంతంలో దొంగతనాలకు పాల్పడుతుండ టంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కే. గోకవరంలో ప్రాథమిక పాఠశాల పక్కనే బెల్ట్ షాపు ద్వారా మద్యం విక్రయాలు చేస్తున్నారని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసినా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఈ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంఘటనలు ఉన్నాయి. లైసెన్సు మద్యం దుకాణాలు గ్రామాలలోని ప్రజలకు దూరంగా ఉండటంతో లైసెన్సు యజమానులు బెల్ట్ షాపులను ప్రోత్స హిస్తున్నారు. దీనివల్ల ప్రజలకు బెల్ట్ షాపులు అందుబాటులో ఉన్నాయి.బెల్ట్ షాపులలో జోరుగా అమ్మకాలు జరుగుతుంటే సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారా? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

రోడ్లపై వ్యాపారం

(1వ పేజీ తరువాయి)

మండల కేంద్రమైన గోపాలపురంలో చెక్ పోస్ట్ సెంటర్‌లోని 4 రోడ్ల కూడలి నిరంతరం రద్దీగానే ఉంటుంది. ఈ చెక్ పోస్ట్ సెంటర్ ను ఆనుకొని అతి సమీపంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ఉంది. ప్రతిరోజు పరిసర గ్రామాల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు బస్సుల ద్వారా హైస్కూల్‌కి వస్తూ ఉంటారు. ఈ సెంటర్ ను ఆనుకునే వారాంతపు సంత కూడా ప్రతి శు క్రవారం జరుగుతూ ఉంటుంది. ఈ సెంటర్ పరిధిలోనే జాతీయ రహదారి 516 డి రోడ్డునకు ఇరువైపులా పలు రకాల వ్యాపారస్తులు తమ షాపులను రోడ్డుపైకి విస్తరించుకొని పలు ప్రమాదాలకు కారణమయ్యే విధంగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఇదే చెక్ పోస్ట్ సెంటర్ ను ఆనుకొని కొన్నేళ్ల క్రితం స్థానిక దాత విద్యార్థుల, ప్రయాణికుల అవస్థలను గమనించి బస్సు షెల్టర్‌ను నిర్మించగా దానిని సైతం వ్యాపారులు ఆక్రమించుకొని తమ వ్యాపార కార్యకలాపాలు జరిగించుకుంటున్నారు. బస్సు షెల్టర్‌ను ఆనుకొని ఉన్న మలుపులో పండ్ల వ్యాపారులు ఒకరికి ఒకరు పోటీగా తమ పండ్ల వ్యాపారాన్ని రోడ్డుపైకి విస్తరించుకొని వ్యాపారం కొనసాగిస్తున్నారు. చికెన్ సెంటర్, ఫిష్ మార్కెట్ రోడ్లపైకి రావడం వల్ల వాటి వ్యర్థాలను తినడానికి వచ్చిన కుక్కలు మోటార్ సైకిల్ కింద పడి వాహనదారులు ప్రమాదాలకు గురైన సంఘటనలు లేకపోలేదు. చెక్ పోస్ట్ సెంటర్ నుండి బస్టాండ్ మీదుగా కోయిలగూడెం వైపు గల రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్దకు రోడ్ల కిరు వైపులా ఆర్ అండ్ బి స్థలాలను ఆక్రమించుకొని వ్యాపారాలను కొనసాగిస్తు న్నారు. వీళ్లకు ఒకరు లేక ఇద్దరు నాయకుల అండదండలు ఉన్నాయని పలువురు అంటు న్నారు. దీనిపై ఎంతోమంది ప్రయాణికులు నిరంతరం రాకపోకలు చేసే వాళ్ళు పలు విమర్శలు చేస్తుండగా స్థానిక పంచాయతీ అధికార యంత్రాంగం గాని ప్రజా ప్రతినిధులు గాని మండల స్థాయి అధికారులు గాని దానిని కట్టడి చేసే పరిస్థితి లేకపోవడం పలువురి విమర్శలకు తావిస్తోంది. పంచాయతీ అధికారులకు ఈ విషయం తెలియదా లేక తెలిసి తెలియనట్లు చోద్యం చూస్తున్నారా లేదా ఆక్రమణదారుల నుండి వసూళ్ల రూపంలో డబ్బులు దండుకుంటున్నారా అన్నది తెలియాల్సి ఉంది . దేవరపల్లి వైపు నుండి అతివేగంగా వచ్చే లారీలు, భారీ వాహనాల ద్వారా అనేక ప్రమాదాల బారినపడి ఆసుపత్రుల పాలైన సంఘటనలు ఉన్నాయి. సాక్షాత్తు ప్రతిరోజు పోలీస్ పైలెట్ వాహనం అక్కడ ఉండి రద్దీని క్రమబద్ధీకరించే ప్రయత్నం చేస్తున్నారే తప్ప రోడ్లపైకి విస్తరించిన షాపుల యజమానులపై చర్యలు చేపట్టే దాఖలాలు లేకపోవడం పట్ల కూడా అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి రోడ్లపైకి విస్తరించి విద్యార్థులకు, ప్రయాణికు లకు ఇబ్బంది కలిగించే ఆక్రమణలలో ఉన్న షాపులను తొలగించే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

విద్యార్థులకు స్కిల్ కాంపిటీషన్స్

విశాలాంధ్ర -ఏలూరు: పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్షల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు వృత్తి విద్య నైపుణ్యాలపై పోటీలను నిర్వహించారు. స్థానిక డిసిసిబి ఫంక్షన్ హాల్‌లో శనివారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ పోటీలను నిర్వహిం చారు. జిల్లా స్థాయిలో జరిగిన ఈ పోటీలలో

గెలుపొందిన విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నట్లు డీఈవో ఎం.వెంకట లక్ష్మమ్మ తెలిపారు.ఐటి, ఆటోమోటివ్స్, అగ్రికల్చర్, ఎలక్ట్రానిక్స్,యాప్రల్ ,రిటైల్, బి ఎఫ్ ఎస్ ఐ, ఫుడ్ ప్రాసెసింగ్, బ్యూటీ అండ్ వెల్నెస్,హెల్త్ కేర్ తదితర అంశాలపై జరిగిన పోటీల్లో ఎర్రగుంటపల్లి,పెదపాడు, బొర్రంపాలెం, నూజివీడు అడవికొలను, పెద్ద నింద్రకొలను, బొమ్మిడి, కొవ్వలి, మండవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు తయారుచేసిన మోడల్స్ అందర్నీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసి కె .పంకజ్ కుమార్,డి.ఆర్.డి. ఎ.,పి.డి.,విజయరాజు, సెట్ వెల్ సీఈఓ కే ప్రభాకర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ సోమయాజులు, ఏలూరు ఎంఈఓ అరుణ్ కుమార్, సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.

గూట్లపాడు విద్యార్థులకు అవార్డు

విశాలాంధ్ర -భీమవరం: సమగ్ర శిక్ష విభాగంగా అధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో గూట్లపాడు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఐటీ ట్రేడ్ విభాగంలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకు న్నారు. ఈ సంద

ర్భంగా గూట్లపాడు హైస్కూల్లో శనివారం ఐటీ ట్రేడ్ విద్యార్థులను పలువురు అభినందించారు. హైస్కూల్ దశలోనే తమ విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి అవార్డు పొందడం ఆనందంగా ఉందని ప్రధానోపాధ్యాయులు ఆర్.సత్యవాణి హర్షం వెలి బుచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఒకేషనల్ ట్రైనర్ వి.మౌనిక, కె.కుమార్ విద్యార్థులను అభినందనలు తెలిపారు.

త్వరలోనే నర్సాపురంకు వందే భారత్

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : నరసాపురం నుండి చెన్నై మధ్య తొలి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సేవలను త్వరలోనే ప్రారంభించు కోవడం జిల్లా ప్రజలకు ఆనందదాయక మని రాష్ట్ర కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు అన్నారు.

భీమవరం 4,5 వార్డు నరసయ్య అగ్రహారం లోని ప్రజలు, రాజకీయ ప్రతినిధులు శనివారం కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ కు అభినంద నలు, హర్షం ప్రకటించారు. కార్పొరేషన్ చైర్మన్ త్రిమూర్తులు మాట్లాడుతూ నరసాపురం నుంచి చెన్నై వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసు రావడానికి కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ ముఖ్యపాత్ర పోషించారని, ప్రజల ప్రయాణ సౌలభ్యం, వ్యాపార విస్తరణ, విద్య ఉద్యోగ అవకాశాల పెంపుదలకు ఈ రైలు సేవ ఒక గొప్ప దోహదం కానుందన్నారు. కార్యక్రమంలో అరసవల్లి సుబ్ర మణ్యం, విన్నకోట వినాయక్‌రావు, యలమంచిలి శ్రీనివాస్, పెన్మెత్స సత్యనారాయణ రాజు, యాతం శ్రీనివాస్, మంతెన బంగార్రాజు, శివరామరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన బాబు జగజ్జీవన్ రామ్ యూత్ సంఘానికి టీప్ టాప్ షామి యానాను కాలనీకి చెందిన పాస్టర్ కడిమి అబ్రహం కుమార్తె ఆశ

పుట్టినరోజు సందర్భంగా యూత్ అధ్యక్షులు బొబ్బర చిట్టిబాబు వార్డ్ మెంబర్ పులపల్లి రవికుమార్‌లకు అందజేశారు. ఎస్సీ కాలనీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని దాతలు పేర్కొన్నారు. చిట్టిబాబు మాట్లాడుతూ తమ ఎస్సీ కాలనీ ప్రాంత ప్రజల అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేస్తున్న పాస్టర్ అబ్రహం కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత కాకుల శ్రీను, ముప్పిడి రమేష్, కడిమి నవీన్, మంగరాజు , భరత్ తదితరులు పాల్గొన్నారు.

కనకదాసు కీర్తనలు అజరామరం

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: ఆధునిక కవిగా ప్రజల్లో భక్తి సామాజిక బాధ్యత సమానత్వం పెంపొందిస్తూ కనకదాసు చేసిన కీర్తనలు అజరామరమని ఆయన

మార్గం సదా ఆచర ణీయమని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఆధునిక కవి, స్వరకర్త, సంగీత కారుడు, సామాజిక తత్వవేత్త శ్రీ భక్త కనకదాస జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భీమవరం శాసనసభ్యులు, పిఏసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ కనకదాసు వంటి మహానుభావుల జీవిత విశేషాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఏ.వి. సూరిబాబు, బీ.సీ.సంక్షేమ శాఖ వసతి గృహాల అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రం నుంచి ధాన్యం సేకరణ

విశాలాంధ్ర - కలిదిండి: రైతు భరోసా కేంద్రం నుంచి ధాన్యం సేకరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ తెలిపారు. శనివారం మండ లంలోని కోరుకొల్లు సొసైటీ కార్యాలయంలో సొసైటీ

అధ్యక్షులు కార్యవర్గం, రైతులతో జయమంగళ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 1,700 ఎకరాలు వరి సాగు జరుగుతుండగా, దానిలో 40 శాతం కోరుకొల్లు నుంచే పండిస్తున్నట్లు తెలిపారు.అధికారుల అవగాహనా రాహిత్యంతో ఒక్క ఎకరం కూడా వరి పండించని భాస్కరరావుపేటకు కొనుగోలు కేంద్రం కేటాయించారని తెలిపారు. ఈ విషయంపై అధికారులతో మాట్లాడి కోరుకొల్లు నుంచి ధాన్యం సేకరణ జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

చికిత్సకు రూ.10 వేల ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం :ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజిమల దేవి పుట్టినరోజు సందర్భంగా మండలంలో తిమ్మన కుంట గ్రామానికి చెందిన శూలం లక్కీ చరణ్ ఇటీవల కాలంలో ప్రమాదానికి గురై ఇంటి వద్దనే

ఉంటున్న యువ కుడికి రూ.10వేలు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహా యాన్ని అంద జేశారు. ప్రతి ఏటా ఆమె పుట్టినరోజును పురస్కరించుకొని ఆపదలో ఉన్న పేదవానికి పదివేల రూపాయలు అందచేస్తున్నామని భర్త ఎంపీపీ గంజిమల రామారావు తెలిపారు. వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆమె ఇంటి వద్ద కేక్ కట్ చేసి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆదాయ వనరుల పెంపుదల పై శిక్షణ

విశాలాంధ్ర-టి.నరసాపురం: గ్రామ పంచాయతీల్లో సొంత ఆదాయ వనరుల పెంపుదల పై రెండు రోజులు

శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు ఎంపిడీఓ జి. మణి కుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాల యంలోని సమావేశ మందిరంలో ఈ నెల 11,12తేదీల్లో మండలంలోని పంచాయతీ సర్పంచులకు, కార్య దర్శులకు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గ్రామ పంచాయతీల్లో ఆదాయ వనరుల పెంపుదలపై నిర్వహించే శిక్షణా కార్యక్రమానికి సర్పంచులు, కార్యదర్శులు హాజరు కావాలని ఆమె కోరారు.

సర్వీస్ రూల్స్ పై అవగాహన పెంచుకోవాలి

ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి సూర్యప్రకాష్

విశాలాంధ్ర - గణపవరం: డీఎస్సీ 2025 ఉపాధ్యాయులు సర్వీస్ రూల్స్ పై అవగాహన పెంచుకోవాలని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల సూర్య ప్రకాష్ అన్నారు. ఎస్టీయూ పశ్చిమగోదావరి జిల్లా శాఖ సౌజన్యంతో శనివారం గణపవరం మండలం పిప్పర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డీఎస్సీ 2025 ఉపాధ్యాయులకు సర్వీసు రూల్సు పై అవగాహన సదస్సు ఎస్టీయూ గణపవరం మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సదస్సుకు గణపవరం మండల డీఎస్సీ 2025 ఉపాధ్యాయులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు కె. శ్రీనివాసరావు, జి. రామాంజనేయులు సర్వీస్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులకు సర్వీసు రూల్స్ పై తయారుచేసిన బుక్ లెట్ ను, గ్రూప్ ఇన్సూరెన్స్ అడ్మిట్ ఫార్మ్ నామిని ఫారం, స్టేట్ గవర్నమెంట్ శాలరీ ప్యాకేజీకి సంబంధించిన అప్లికేషన్లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ సి హెచ్ రాంబాబు, జి. ఏడుకొండలు, మండల బాధ్యులు కె. శ్రీనివాసరావు, నక్క రాంబాబు , జి. రామాంజనేయులు, వై. మధు, శ్రీనివాస్ మద్దాల, నాగన్న, డి. శ్రీనివాసు, డి. పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

ధర్నా జయప్రదం చేయండి

కారం దారయ్య

విశాలాంధ్ర - వేలేరుపాడు : ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో చేపట్టనున్న ధర్నా జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య కార్యకర్త లకు పిలుపునిచ్చారు. ఇప్పలగుంపు గ్రామంలో గిరిజన సమాఖ్య ముఖ్య కార్య కర్తలతో శనివారం సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా దారయ్య మాట్ల డుతూ గిరిజన కుటుంబాలకు కూటమి ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తున్నదన్నారు. గిరిజన సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10న విజయ వాడలోని ఎస్టి కమిషనర్ కార్యాలయం వద్ద గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు పూర్తయినప్పటికీ గిరిజ నుల అభివృద్ధికి ప్రభుత్వాలు చేసింది ఏమీ లేదన్నారు. అనేక చట్టాలు చేసినప్పటికీ అవి అమలుకు నోచుకోకపోవడం వలన గిరిజ నుల ఎదుగుదల ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉంద న్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా 6.6 శాతం నిధులు ఖర్చు చేయాలని 1980లో ప్రభుత్వం నిర్ణయించినా అవి కాగితాలకే పరిమితమైందన్నారు. 500 గిరిజన

కుటుంబాలు ఉన్న ప్రాంతాలను పంచాయ తీగా ఏర్పాటు చేయాలని, ఎస్టి కార్పొరేషన్, ఐటీడీఏ ద్వారా రుణాలు మంజూరు చేయాలని, ఎన్ఎస్ఎఫ్ టిడిసి పథకాలను తిరిగి ప్రవేశపెట్టాలని, ఇతర కులాలను గిరిజన జాబితాలో చేర్చటం వెంటనే ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రామవరం సర్పంచ్ పిట్ట ప్రసాద్, సీపీఐ మండల కార్యదర్శి బాడిశ రాము, గిరిజన సమాఖ్య మండల నాయకులు మడివి కామయ్య, పిట్టా వీరయ్య, బంధం అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

భక్త కనకదాసు జీవితం ఆదర్శనీయం

కలెక్టర్ కె.వెట్రిసెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: భక్త కనకదాసు జీవితం మనందరికీ ఆదర్శనీయమని

జిల్లా కలెక్టర్ కె వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్లో శనివారం భక్త కనకదాసు జయంతి ఉత్స వాలు ఘనంగా నిర్వహించారు. భక్త కనకదాసు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్త కనకదాసు విశిష్టమైన కవిగా, తత్వవేత్తగా, గొప్ప సామాజిక సంస్కర్తగా పేరుగాంచారని అన్నారు. ఆయన రచనలు, కీర్తనలు ప్రజలకు భక్తిని మానవత్వాన్ని బోధించాయన్నారు.భక్త కనకదాసు బోధనలు మానవతా విలువలకు ప్రతీకగా నిలిచాయన్నారు. కార్యక్ర మంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఆర్.వి నాగరాణి, బీసీ కార్పొరేషన్ ఈడీ పుష్పలత, డి.అశోక్ కుమార్, గోపాల సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం: ఏ.పీ.ఎస్.ఆర్టీసీ తాడేపల్లిగూడెం డిపో పరిధిలో ఉన్న అన్ని రూటులలో తిరుగుతున్న ఆర్టీసీ బస్సులలో అత్యవసర పరిస్థితి లో ఉపయోగించుకొనుటకు, బస్సులో ఉన్న

బస్సు కండక్టర్ వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్ ఏర్పాటు చేశారు. స్థానిక బస్టాండ్‌లో జరిగిన కార్యక్రమంలో డిపో మేనేజర్ పి. దానమ్మ ఆర్టీసీ డిపోలో ఉన్న సిబ్బందికి అందజేసారు. బస్ స్టేషన్ కంట్రోల్ పాయింట్ వద్ద, గ్యారేజీ సెక్యూరిటీ వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్ ఏర్పాటు చేసారు. ఈ ఫస్ట్ ఎయిడ్ కిట్స్ ను తాడేపల్లిగూడెం, ఏ.పీ.ఎస్. ఆర్టీసీ కండక్టర్ కర్రి చిన్న రామిరెడ్డి ఆర్థిక సహాయంతో బస్సులలో ఫస్ట్ ఎయిడ్ కిట్స్‌ను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ పి. దానమ్మ తెలిపారు.

రెండు ఇసుక లారీలు స్వాధీనం

విశాలాంధ్ర -జీలుగుమిల్లి: మండలంలోని లక్ష్మీపురం సమీపంలో శనివారం జీలుగుమిల్లి పోలీసులు రెండు ఇసుక లారీలను జీలుగుమిల్లి ఎస్ఐ వి. క్రాంతి కుమార్ స్వాధీనం చేసుకున్నారు. సాధారణ తనిఖీల్లో వాహనాల తనిఖీలో భాగంగా కొవ్వూరు సమీపంలోని ఇసుక ర్యాంపుల నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి లారీలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

రంగాపురం సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తా

సొసైటీ అధ్యక్షులు దినేష్

విశాలాంధ్ర-లింగపాలెం: నూతన వ్యవసాయ విధానాన్ని అనుసరించే విధంగా రంగాపురం సహకార సంఘ పరిధిలోని రైతులకు ప్రోత్సాహాన్ని అందించే చర్యలు చేపట్టామని సహకార సంఘ అధ్యక్షులు ఇనుగంటి దినేష్ తెలిపారు. విశాలాంధ్రతో సహకార సంఘ అభివృద్ధిపై తన అభిప్రాయాలను వెల్లడించారు.బ్యాచలర్ ఆఫ్ మల్టీమీడియా చదివిన తాను న్యూజిలాండ్‌లో ఉద్యోగం చేస్తూ తన తండ్రి సుధీర్ ఆహ్వానంతో ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. కూటమి ప్రభుత్వం తనను చిన్న వయస్సులో సొసైటీ అధ్యక్షుడిని చేయటాన్ని అదృష్టంగా భావిస్తున్నానని ఈ పదవికి న్యాయం చేయాలని తన ఆశయమని అన్నారు. రంగాపురం సొసైటీలో గతంలో ఉన్న పొరపాట్లను సరిచేసి పురోగమనంలో ఉంచేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సహకార సంఘ పరిధిలో 80శాతం మంది వ్యవసాయమే జీవనాధారంగా ఉన్నారని సహకార

సంఘం ద్వారా వీరం దరికి ప్రోత్సాహం అందించి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, సొసైటీ అభివృద్ధిలో ఉండాలనేది లక్ష్యంగా పెట్టుకొని నూతన విధానాన్ని అధికారుల సహకారంతో అమలు చేస్తానని అన్నారు. సాంప్రదాయ వ్యవసాయ పద్ధతుల వల్ల రైతులు నష్టాల బారిన పడు తున్నారని, ఇటువంటి పరిస్థితులు లేకుండా రైతులకు అవ గాహన కల్పించి నూతన వ్యవసాయ విధానాన్ని అనుసరిం చేందుకు ప్రోత్సాహకాలు అందిస్తా మని అన్నారు. ఎరువుల వినియోగాన్ని తగ్గించేలా,సేంద్రియ విధానాన్ని అనుసరించి అధిక దిగుబడులు సాధించేందుకు చైతన్య సదస్సులు సొసైటీ పరిధిలో నిర్వ హిస్తామని అన్నారు. ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న బకాయిలను వసూళ్ల చేయడం జరిగిందని దాదాపు రూ. రెండు కోట్ల మేర దీర్ఘకాలిక రుణాలు వసూలు చేశామని అన్నారు. రూ.50 లక్షల పైగా బకాయిలు ఉన్న రైతులతో మాట్లాడి వారు చెల్లించవలసిన బకాయిలను సామరస్యంగా వసూలు చేశామని ఈయన తెలిపారు. స్వల్పకాలిక రుణాలు వసూళ్లలో కూడా పురోగతి సాధించి లక్షలాది రూపాయలు సొసైటీకి వచ్చేలా కృషి చేసినట్లు వివరిం చారు. ఈఏడాది వ్యవసాయ రుణాలు రూ.2 కోట్లు ఇచ్చేందుకు అధికారులకు ప్రతిపాదనలు పంపి అనుమతులు తీసుకున్నామని అన్నారు. సహకార సంఘాన్ని అభివృద్ధి చేసేందుకు,ప్రజలకు నాణ్యమైన నిత్యవసర సరుకులు అందించేందుకు మాల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సహకార సంఘాలు అభివృద్ధిలో ఉంటేనే రైతుల సంక్షేమం ఉంటుందని ఈయన అన్నారు.

కే- శాట్ శాటిలైట్ సర్వీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎంపీ మహేష్ బృందం

విశాలాంధ్ర - ఏలూరు : నార్వే పర్యటనలో ఉన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఇతర ఎంపీల బృందం పలు సమావేశాలు, పలు సంస్థల సందర్శనలో బిజీగా గడిపింది. ట్రోంసో నగరంలో స్థానిక వ్యాపారవేత్తలు,

పలు పరిశ్రమల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో భారత ఎంపీలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో భారత్ – నార్వే దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఉపాధి అవకాశాల పెంపునకు సంబంధించి చర్చల్లో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొని భారత్ సందర్శించాలని నార్వే పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. అనంతరం ప్రెస్టవానెట్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఇక్కడ అమలు చేస్తున్న విద్యా విధానం గురించి అకాడమీ డైరెక్టర్, ప్రిన్సిపాల్ భారత ఎంపీలకు వివరించారు. తర్వాత ఎంపీల బృందం వాతావరణ, నిఘా సమాచారాన్ని అందించే ప్రఖ్యాత "కే- శాట్" శాటిలైట్ సర్వీస్ స్టేషన్ ను సందర్శించారు. రాడార్ మరియు ఆప్టికల్ వనరుల నుండి డేటాను ఉపయోగించి సముద్ర పర్యవేక్షణ, నిఘా సేవలందించడంలో ప్రపంచంలోనే అగ్రగామి సంస్థ అయిన కే- శాట్ సందర్శించడం ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకున్నామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఈ సందర్భంగా చెప్పారు.

ఎంపీపీ స్కూల్‌కు ఐరన్ బీరువా బహుకరణ

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం గ్రామానికి చెందిన అమెరికాలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేసి ప్రస్తుతం గణపవరంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దాత కొలిశెట్టి గణేష్ గణపవరం ప్రభుత్వ ఎంపీపీ నెంబర్ 1 స్కూల్‌కు ఐరన్

బీరువా బహుకరించినట్లు ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. వందేమాతరం 150వ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా గణేష్ ఆర్థిక సౌజన్యంతో రూ.12 వేల విలువగల ఐరన్ బీరువాను, 4 వేల రూపాయలతో విద్యార్థులకు భోజనం ప్లేట్స్ అందజేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ గణపవరం వారిచే కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సత్తినిడి నాని, హెచ్‌ఎం కాకర శ్యాంసుందర్ (సన్), లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్లంకి నరేష్, కిలారి రవి కుమార్, పేరెంట్స్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, హిందీ మాస్టర్ మూర్తి, పాల్గొన్నారు.

ఉద్యమ స్ఫూర్తి వందేమాతర గీతం

విశాలాంధ్ర-వీరవాసరం: భారతస్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపించి యావత్ భారత దేశాన్ని ఏకతాటిపైకి తీసుకురావడం లో వందేమాతరం గీతానిది కీలక పాత్ర అని కాపు వనిత క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ బి.లక్ష్మీ కళ్యాణి తెలిపారు.

బంకించంద్ర ఛటోపాధ్యాయ జాతీయ గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం వనిత క్లబ్ కార్యాలయం వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు ఘన చరిత్ర ఉందని, ప్రధాని నరేంద్ర మోడీ ఈ ప్రార్థన గీతాన్ని ప్రతి ఒక్కరు స్మరణం చేసుకోవాలని చెప్పడంతో క్లబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. సెక్రటరీ కామిశెట్టి విజయలక్ష్మి మాట్లాడుతూ వందే మాతరం అంటే దేశభక్తికి, ధైర్యానికి ప్రతీకని ప్రశంసించారు. అంతకుముందు వందేమాతరం గీతాన్ని సభ్యులందరూ కలిసి ఆలపించారు. అనంతరం భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు.

11న ఆగిరిపల్లిలో మెగా జాబ్ మేళా

రాష్ట్ర సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారధి

విశాలాంధ్ర- నూజివీడు: ఈనెల 11 వతేదీన ఆగిరిపల్లిలో మెగా జాబ్ మేళా నిర్వహించి 1135 కి పైగా నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు కల్పించ నున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ఆగిరిపల్లిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ఈనెల 11వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా 1135 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకుగాను 17 కంపెనీలకు సంబంధించిన ప్రతి నిధులు పాల్గొంటారన్నారు. ఎస్.సి.సి నుండి ఇంటర్, ఐ.టి.ఐ.,డిగ్రీ, బి.ఫార్మసీ, బి.టెక్,తదితర కోర్స్‌లు పూర్తిచేసిన వారు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశం పొందవచ్చన్నారు. జాబ్ మేళాకు హాజరు అయ్యే అభ్యర్థులు తమ బయోడేటా,సర్టిఫికెట్స్ జిరాక్స్‌తో హాజరు కావాలన్నారు.ఇతర వివరాలకు 8374039719, 9491694228 ను (9988853335 టోల్ ఫ్రీ) నెంబర్లను సంప్రదించవచ్చని, నిరుద్యోగ యువత ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పార్థసారధి విజ్ఞప్తి చేశారు.

ఆదుకుంటుంది

(1వ పేజీ తరువాయి)

అంచనాల నివేదికలు ప్రభుత్వానికి నివేదించినట్టు తెలిపారు. మైక్రో లెవెల్ సర్వే నిర్వహించి, నిజమైన బాధితులను గుర్తించినట్టు తెలిపారు. కేంద్ర బృందం పర్యటనకు సంబంధించి స్థానికంగా దెబ్బతిన్న పంటల ఛాయా చిత్రాల ఎగ్జిబిషన్ నిర్వహించాలని వ్యవసాయ ఉద్యాన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి. శ్రీకర్, తహసీల్దార్ రాంబాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బోసు బాబు, జిల్లా ఉద్యాన అధికారి రమణ, సహాయ సంచాలకులు వెంకట రామారావు, మండల వ్యవసాయ అధికారిని ద్వారకాదేవి, మండల ఉద్యాన అధికారి కోటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు యల్లమిల్లి జగన్మోహన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

సేవలు

(1వ పేజీ తరువాయి)

లభించి అన్ని సేవలకు తగిన ఆదరణ తప్పక లభించే అవకాశం ఉంటుంది.

ఫోన్‌లో సేవలు

తపాలా సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో,శరవేగంగా సేవలు అందించేందుకు కొత్త యాప్‌ను ప్రవేశపెట్టింది. తపాలా శాఖ మొత్తం సేవలన్నీ కూడా స్మార్ట్ ఫోన్ ద్వారా వినియోగించుకునేలా యాప్‌ను విడుదల చేసింది. పోస్ట్ ఆఫీస్ మీ జేబులోనే అన్న నినాదంతో తపాల శాఖ తన ఎక్స్ ఖాతాలో కూడా పోస్ట్ చేసింది. పార్సిల్ ట్రాకింగ్, పోస్టేజీ క్యాలిక్యులేషన్, ఫిర్యాదుల నమోదు, భీమా ప్రీమియం,చెల్లింపులు వంటి సేవలను పొందవచ్చు.స్పీడ్ పోస్ట్, మని యార్డర్ వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవచ్చు.దేశీయ అంతర్జాతీయ పార్సిల్ సేవలకు ఎంత చార్జీ అవుతుందో తక్షణమే తెలుసుకోవచ్చు.కార్పొరేట్ కస్టమర్ల కోసం ప్రత్యేక యాక్సెస్ ను కూడా ఏర్పాటు చేశారు.ప్లే స్టోర్ లో డాక్ సేవా యాప్ అని టైప్ చేసి డౌన్లోడ్ చేసుకోవచ్చు.మొబైల్ లో యాప్ డౌన్ లోడ్ అయ్యాక ఈమెయిల్ ఐడి లేదా మొబైల్ నెంబర్ తో రిజిస్టర్ అవ్వాలి. ఓటీపీతో లాగిన్ అయి సేవలు పొందవచ్చు.

8 రకాల సేవలకు తపాలా శాఖ సన్నద్ధం

ఇప్పటికే డోర్ స్టెప్ కేవైసీ, ప్రభుత్వ పథకాలు, ఆధార్ అండ్ సేవలు అందిస్తూ తపాలా శాఖ ఉందని, 2026లో మొత్తంగా ఎనిమిది రకాల కొత్త సేవలకు శ్రీకారం చుట్టనున్నదని కేంద్రమంత్రి జ్యోతి రాధిత్య సింధియా వెల్లడించింది. ఇలా మారుతున్న కాలానికి అనుగుణంగా తపాలా శాఖలో మార్పులు చేపట్టి, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని, తపాలాశాఖ తన సేవలను విస్తృత పరిస్తే దేశ ప్రజలను తన వైపు తిప్పుకొని, ప్రపంచ మార్కెట్లో నిలబడగలిగితే భవిష్యత్తులో 2029 నాటికి తపాలా శాఖ లాభాల బాటలో పయనించి,లాభాలే లాభాలు అనే ఆశాభావంతో ముందుకు వెళుతుందని ఆశిద్దాం.

అమ్మవారికి సారె సమర్పణ

విశాలాంధ్ర- భీమవరం టౌన్: జిల్లా కేంద్రమైన భీమవరం పట్టణం లో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేలుపు ఆరాధ్యదైవం... శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానంలో శనివారం మాలధారణ దీక్షాపరులచే శ్రీ అమ్మవారికి సారె సమర్పణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దీక్షాదారులు సుమారు 1000 కేజీల పలురకాల స్వీట్స్, పండ్లు, పువ్వులు, 115 కేజీల భారీ లడ్డుతో శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి పూరిగుడి నుండి భీమేశ్వరస్వామి గుడి యూనియన్ బ్యాంకు రోడ్ తాలూకాఆఫీస్ మీదుగా ఊరేగింపుగా వచ్చి శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి సమర్పించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ భక్తులు తెచ్చిన సారెను సంప్రోక్షణ జరిపి..శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి సాంప్రదాయ సిద్ధంగా సమర్పణ చేసినట్టు ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలియచేసారు. 9వ తేదీ ఆదివారం మాలధారణ దీక్షదారుల పడి పూజ అత్యంత వైభవంగా జరుగనుందని తెలిపారు.

CHANGE OF NAME

I, NADIMPALLI ANAND VENKATA VARMA, S/o.NADIMPALLI KRISHNAMRAJU, Resident Address : 3-44/1, Rajulapeta, Cherukuwada, Undi Mandal, W.G.District, A.P.-534199., I Have Changed my Name from NADIMPALLI VENKATA ANAND VARMA (Old Name) to NADIMPALLI ANAND VENKATA VARMA (New Name). Hence after all my documents and correspondence will be continue with my new name NADIMPALLI ANAND VENKATA VARMA.

సమరయోధులను స్మరించుకోవాలి

విశాలాంధ్ర - కలిదిండి: భావితరాల స్వేచ్ఛ కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ఆరుతెగలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

వందేమాతరం గీతం రచించి 150 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా చటర్జీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. విద్యార్థినీ విద్యార్థులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ వందేమాతరం గేయాన్ని రచించిన బంకించంద్ర ఛటర్జీ, అహింసాయుత విధానంతో స్వాతంత్ర్య ఉద్యమంలో గీతాన్ని ఆలపించటానికి రచించారని తెలిపారు. భారతీయులు అందరూ ఇలాంటి జాతీయ గీతాలను ఆలపిస్తూ స్వాతంత్ర సమర యోధులను ఎల్లప్పుడూ స్మరించుకుంటు ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా తమ పాఠశాలకు విచ్చేసిన కామినేని శ్రీనివాస్ ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు అంకాల దుర్గాప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిట్టూరి రవీంద్ర, సర్పంచి పేటేటి స్వర్ణకుమారి, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హేలాపురి ప్రజల మనోభావాలకు అనుగుణంగా గంగానమ్మ జాతర

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : హేలాపురి ప్రజల మనోభావాలకు అనుగుణంగా నగరంలో గంగానమ్మ జాతర ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారని నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. హిందూ ప్రాచీన సాంప్రదాయాలను అనుసరించి 150 సంవత్సరాలుగా అమ్మవారి జాతర

నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య సతీమణి మీనా, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ సాంప్రదాయ బద్ధంగా ప్రతి 7 సంవత్సరాలకు ఒకసారి జరుపబడుతున్న పడమర వీధి గంగానమ్మ జాతర మహోత్సవ కార్యక్రమాలు గత నెల 26వతేదీన పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తుల సమక్షంలో గంగానమ్మ తల్లి నామ స్మరణల మధ్య ముడుపు కట్టడం, పందిరి రాట వేయడంతో నగరంలో అమ్మవార్ల జాతర పండుగ వాతావరణంలో ప్రారంభ మైందని మేయర్ అన్నారు. అమ్మవార్లు మెడల్లో ప్రవేశించే కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని మేయర్ చెప్పారు. నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్. పెదబాబు మాట్లాడుతూ ఏలూరు నగరంలో జరుగుతున్న జాతర మహోత్సవాలు అన్నింటికి ఎంఎల్ఏ బడేటి రాధాకృష్ణయ్య పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు.

10వ తేదీ నుంచి రైల్వేగేటు మూసివేత

విశాలాంధ్ర -ఏలూరు: వట్లూరు -ఏలూరు రైల్వే స్టేషన్ మధ్య లెవెల్ క్రాసింగ్ నెంబరు 347(486/26-28) కి.మీ. వద్ద అత్యవసర మరమ్మతు పనులు చేపడుతున్న కారణంగా ఈనెల 10వ తేదీ ఉదయం 7 గంటల నుండి 19వ తేదీ సాయంత్రం 5 గంటల ఏలూరు-వట్లూరు స్టేషన్ల మధ్యలో గల ఏలూరులోని వన్‌టౌన్ వరకు ఉన్న రైల్వే గేట్లను మూసివేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీరు ఒక ప్రకటనలో తెలిపారు. సదరు వెళ్లే రహదారిలో ప్రయాణించే వాహనాలు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణించాల్సిందిగా ఆయన కోరారు.

మూతపడిన జిల్లా శాఖా గ్రంధాలయం

విశాలాంధ్ర - గోపాలపురం : జ్ఞాన సంపదకు నిలయాలు అయిన స్థానిక శాఖా గ్రంధాలయం గత కొన్ని రోజులుగా మూతపడడం బాధాకరమని పలువురు పుస్తకపఠన ప్రేమికులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే గోపాలపురంలోని శాఖ గ్రంథాలయానికి ఒక విశిష్టత ఉన్నది. ఎంతోమంది విద్యార్థులు, వివిధ పత్రికలను చదివే వ్యక్తులు, పలు రకాలైన రచనలతో కూడిన పుస్తకాలను పఠించే పుస్తక ప్రేమికులు వచ్చే ఈ గ్రంథాలయం గత కొద్ది రోజులుగా మూతపడి ఉండటంతో అనేకులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఇప్పటివరకు ఆ శాఖ గ్రంథలయానికి గ్రంథ పాలకుడిగా ఉన్న వెజ్జు సత్యనారాయణ ను సమాచారం కోరగా కొద్ది రోజుల క్రితం దేవరపల్లి మండలంలోని శాఖ గ్రంథాలయానికి బదిలీ అయ్యానని అయితే ఈ గ్రంథాలయానికి ఏ అధికారిని నియమించలేదని తెలిపారు. వారానికి ఒక్కరోజు మాత్రమే వచ్చి గ్రంథాలయాన్ని తెరుస్తున్నానని ఆయన చెప్పారు. జిల్లా గ్రంథాలయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి గ్రంథాలయానికి వెంటనే గ్రంథ పాలకున్ని నియమించి సహకరించాలని ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సిద్ధార్థ ఎంపిక

విశాలాంధ్ర - గోపాలపురం : అండర్ 14 కబడ్డీ పోటీలకు వారా సిద్ధార్థ ఎంపికైనట్లు గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి వెం కట కనక పద్మ తెలిపారు. శని వారం పాత్రికేయులతో హెచ్ఎం మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి వార సిద్ధార్థ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా "కబడ్డీ అం డర్ 14 బాలుర విభాగం" లో ఏలూరు జిల్లా గోపన్నపాలెం లో జరిగిన పోటీలలో "రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో కూడా రాణిం చాలని క్రీడలు విద్యార్థి ఉద్యమ భవిష్యత్తుకు బాటలు వేస్తాయని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థి సిద్ధార్థ ను, వ్యాయామ ఉపాధ్యాయులు ఇ. రత్నరాజు, టి. సురేష్, డి. అశోక్ లను ప్రధాన ఉపాధ్యా యులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్, సభ్యులు మండల విద్యా శాఖ అధికారులు శ్రీనివాసరావు, మహేశ్వర రావు అభినందించారు.

ప్రకృతి వ్యవసాయ శాఖ బయోఇన్పుట్స్ సెంటర్

విశాలాంధ్ర - దేవర పల్లి : దేవరపల్లి మండ లంలో ప్రతి పంచాయతీలో ప్రకృతి వ్యవసాయం శాఖ బయోఇన్పుట్స్ సెంటర్లు వుండే విధంగా మండలంలోని గౌరిపట్నం.దుద్దుకూరు. యాదవోలు. యర్న గూడెం. దేవర పల్లి కురుకూరు గ్రామాల్లో షాపులు శనివారం ప్రారంభించారు. ప్రకృతి వ్యవసాయ చేసే రైతులకు కషాయాలు. ద్రావణాలు. జీవన ఎరువులు. లింగార్కక బుట్టలు. పసుపు తెలుపు పళ్ళాలు. నవధ్యానాలు. పంచగవ్య, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులో వుండేటట్లు జిల్లా పకృతి వ్యవసాయం శాఖ మేనేజర్ బొర్రా తాతారావు, కురుకూరు గ్రామంలో కురుకూరు సొసైటీ అధ్యక్షులు యాలమాటీ భాస్కరావు శనివారం ప్రారంభించారు. ఈకార్య క్రమంలో కూరు కూరు గ్రామంలో రైతులు. మహి ళలు, ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది. సతీష్. శ్రీనివాస్. రామ లక్ష్మీ.రామ్మోహన్ రావు. సురేష్. డివి జన్ మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 3RD ADDL.DISTRICT JUDGE:KAKINADA
I.A. No. 1555 Of 2023
A.S.S.R. No. 6638 Of 2023
Between:
Vuppala Bala Subrahmanya Gopala Krishna ...Petitioner/Appellant
and
VIOM Networks Ltd & Another ...Respondents
R2) ATC Telecom Infrastructure Pvt Ltd., Rep by its Authorized Signatory, D-2, 5th Floor, Southern Park, Saket Place, Saket, New Delhi.

పై నెంబరు పిటీషనులో అప్పీలు దాఖలు చేయడంలో అయిన ఆలస్యపు రోజులు 1082 లకు గాను మీకు I.A.No.1555/2023 మరియు A.S.S.R.No.6638/2023లలో 2వ రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు పిటీషన్ **ది. 18-11-2025 నకు** వాయిదా అయి ఉన్నది. కావున 2వ రెస్పాండెంట్ అయిన మీరు పైన తెలిపిన తేదిన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం.10-30 ని॥లకు** స్వయముగా కాని ప్లీడరు గారి ద్వారా కాని హాజరు అయి అక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.

అద్దేపల్లి మురళీధర్, అడ్వకేట్
ప్రతాప్ నగర్, కాకినాడ. సెల్: 9849170270

వర్జీనియా పొగాకు కౌలు రైతులు కుదేలు

- అదే ఒరవడిలో సన్న చిన్న కారు రైతులు
- మేలు రకం పొగాకు ధర మార్కెట్లో స్థిరంగా లేకపోవడం
- లోగ్రేడ్ పొగాకు ధర పతనమే దీనికి కారణం

విశాలాంధ్ర - గోపాలపురం : ఆరుగాలం శ్రమించి పండించిన పొగాకు వాణిజ్య పంటలకు గిట్టుబాటు ధర రాక మరొకసారి మోస పోయామంటూ సన్న, చిన్నకారు, కౌలు రైతులు తమ ఆవేదనని వ్యక్తం చేశారు. సుమారు 6 నెలల పాటు టొబాకు వేలంకేంద్రం గోపాలపురం పరిధిలో కొనుగోలు కొనసాగించగా ప్రారంభంలో ధరలు గత ఏడేది పోల్చుకుంటే రైతులకు ఆశించిన మేరకు గిట్టుబాటు ధర లభించలేదు. అయినప్పటికీ రోజు వెంబడి రోజు మార్కెట్ పుంజుకుంటుంది అనుకున్న సుమారు మూడు నెలల వరకు గిట్టుబాటు ధర గాని సగటు ధర గాని మేలు రకం పుగాకు లభించకపోగా అప్పటికి కొంత ఆశాజనకంగా ఉన్న లో గ్రేడ్ ధర రూ. 250 కేజీకి ఇచ్చారు. దీనిపై రైతులు పొగాకు బోర్డు అధికారులకు రైతాంగ సమస్యలపై రైతు సంఘం గిట్టుబాటు ధరను అభ్యర్థించగా రైతు సమస్యలను గుర్తించిన ప్రభుత్వ యంత్రాంగం , పొగాకుబోర్డు, ఐటీసీ తో పాటు పలు కంపెనీలను కొనుగోళ్లకు ఆహ్వానించగా కొనుగోలుదారులైన పలు కంపెనీలు క్రమేపి వేలంలో ధరలను పెంచారు. ఇందులో భాగంగా మేలు రకం పొగాకు ప్రారంభంలో రూ. 350 ధర కేజీ నుండి రూ.454 కేజీ ధర స్థాయికి పెరిగింది. పొగాకు ధరలు పెరి గాయి ఆశాజనకంగా ఉందనుకున్న రైతులు తాము అప్పటివరకు సిద్ధపరచు కున్న మేలు రకం బేళ్లను కొనుగోళ్లకు పెట్టగా రూ 350 ధరకే చాలామంది రైతులు తమ మీరు రకం పొగాకును అమ్ముకోగా, సెప్టెంబర్ మాసం నుండి ధర పత నామస్థకు దిగి నేటికీ 50 రూపాయలకే పరిమితమైంది. అయితే అప్పటికే కర్ణాటకలో పొగాకు కొనుగోళ్లు ప్రారంభం కావడంతో ప్రధాన కంపెనీలు అయిన ఐటిసి తదితర కంపెనీలు కర్ణాటక పొగాకు వైపు మొగ్గు చూపగా, తేలిక నేలల్లోని (ఎన్ ఎల్ ఎస్) పొగాకు ధర పతనం కావడం మొదలు పెట్టింది. లో గ్రేడ్ కు రూ.250 కేజీ ధర నుండి నేటికీ గా రూ.50 కేజీ ధర పడిపోవడంతో రైతుల గుండెల్లో రైళ్ల పరిగెత్తాయి. ఏడాది గత కాలం కంటే ఎక్కువగా న్యూ గ్రేడ్ ఎక్కువగాకే పంటకు వచ్చాయి. అందుకు వర్షాలు శీతోష్ణస్థితి పరిస్థితులు ఎండలు ఎక్కువగా ఉండటం వల్ల ఆశించిన మేరకు మేలు రకం పొగాకు 40% కూడా దిగుబడి రాకపోవడం తాము నష్ట పోవదానికి కారణమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ఏడాది మా రెక్కల కష్టం పోయినట్లే: పొగాకు రైతులు

బ్యాంకులు పంట రుణాలుగా రూ.5 లక్షల నుండి 7 లక్షల వరకు రైతులకు వ్యవసాయ రుణాలు అందిస్తుందని, పొగాకు బోర్డు ఎరువులు సరఫరా చేయటం వల్లనే వ్యవసాయం చేయగలుగు తున్నామని, వాటితో పాటు నగ నట్రా బ్యాంకుల్లో తాకట్టు పెట్టి ఆటుపోట్లకు తట్టుకుంటూ ఈ ఏడాదైనా మన కష్టాలు తీరకపోతే అన్నట్లుగా వ్యవసాయం చేస్తున్నామని గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది రైతుకు కన్నీళ్లే మిగిలాయనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ధనవంత్రి స్వామి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - దేవరపల్లి : నాయి బ్రాహ్మణల కులదైవం ప్రపంచ తొలి వైద్యులు శ్రీ శ్రీ భగవాన్ ధనవంత్రి స్వామి జయంతి వేడుకలు దేవరపల్లిలో దేవరపల్లి మండలం నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్ డి సువర్ణరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుంకర దుర్గారావు , జనసేన నాయకులు దుక్కిన లీలాగ గంగాధర్ , రాష్ట్ర నాయి బ్రాహ్మణ సం క్షేమ సంఘం అధ్యక్షులు మల్యాపురం కనకారావు, రాష్ట్ర నాయకులు రావుల పాలెం కనకారావు, రాయవరపు గణపతి, దేవర పల్లి మండలం నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు కడియం సత్తిబాబు, బీసీ సంక్షేమ సంఘం పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు వాసనపల్లి కాశి, పశ్చిమగోదావరి జిల్లా అధ్య క్షులు కొడవర్తి శివప్రసాద్, జిల్లా నాయకులు పసుమర్తి శ్రీనివాస్, కోనసీమ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెన్నంటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లంక రాజు, తూర్పు గోదావరి జిల్లా సంక్షేమ సంగం అధ్యక్షులు కడియం శ్రీనివాస రావు, జిల్లా ప్రసాద్ ప్రధాన కార్యదర్శి పశువులేటి శివ శ్రీను, బాదంపూడి నాగేశ్వరావు, డాక్టర్ ఈతకోట రమేష్, తణుకు సూరిబాబు, దేవరపల్లి కోయిలగూడెం చెన్నైగూడెం యాజం పూడి దుద్దుకూరు చిక్కాల, పల్లంట్ల, బంధపురం నుంచి సంఘం నాయకులు పాల్గొన్నారు .

త్యాజంపూడి శ్రీ కోదండరామ స్వామిఆలయం విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - దేవరపల్లి : దేవరపల్లి మండలం త్యాజం పూడి శ్రీ కోదండరామ స్వామి ఆలయం విగ్రహ ప్రతిష్ట కార్య క్రమం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. త్యాజం పూడిలో, 120 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆలయం జీర్ణా వస్థకు చేరుకోవడంతో త్యాజంపూడి గ్రామ ప్రజలు, దాతలు సహకారంతో దాదాపు రూ.30 లక్షల వ్యయంతో నూతనంగా ఆలయాన్ని నిర్మించి, నవంబర్ 6 వ తేదీ నుండి 8వ తేదీ వరకు విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పుల్లేటికుర్తి భోగేశ్వర రావు శర్మ ఆధ్వర్యంలో మూడు రోజుల నుండి పూజా కార్యక్రమాలు హోమాలు అభిషేకాలు ఘనంగా జరిగాయి. ఆలయ నిర్మాణంలో స్థానికులు దాతలు పాల్గొని ఆలయాన్ని సొంతంగా తీర్చిదిద్దారు. ఈ ఆలయానికి నిడదవోలు తారక రామారావు విగ్రహాలను సమకూ ర్చారు. ఆలయ ధర్మకర్త పేరా బత్తుల సూరిబాబు రాజ పోషకులు యర్రంశెట్టి శ్రీనివాసరావు ఆలయ చైర్మన్ అల్లాడి బలరామకృష్ణ ధర్మకర్త మండలి సభ్యులు మానే పోలరాజు గేలం పెద్దిరాజు యర్రంశెట్టి రాము, పేరాబత్తుల రాము దారప రెడ్డి రాము, టపా కోట సత్యనారా యణ ఆలయ కమిటీ సభ్యులు మహిళా భక్తులు పాల్గొన్నారు. విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమానికి గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు దేవరపల్లి మండలంలో గల ప్రజా ప్రతినిధులు భక్తులు మహిళా భక్తులు పాల్గొన్నారు త్యాజంపూడి కోదండరామ విగ్రహాల ప్రతిష్టకు విచ్చేసిన రావిమెట్ల ఆశ్రమం వ్యవస్థాపకులు యర్రాం శెట్టి ఆనంద నారాయణమూర్తి పాల్గొని భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోదండ రామస్వామి ఆలయ ప్రాంగణం అంతా జైశ్రీరామ్ అంటూ భక్తులు నినాదాలు చేశారు.

యాక్సిడెంట్ బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - తాళ్లపూడి : మండ లం వేగేశ్వరపురంలో ఇటీవల మోటార్ బైక్ ఢీ కొట్టిన ప్రమాద కర సంఘటనలో తీవ్రంగా గాయ పడ్డ విద్యార్థినులను వైకాపా నాయకులు ఆధ్వర్యంలో మాజీ.ఎమ్మెల్యే తలారి వెంక ట్రావు ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు తదితరులు ఆర్థిక సాయం అందించారు. గాయపడ్డ విద్యార్థినీ సాయి స్ఫూర్తి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. వైస్సార్ సీపీ కోర్డినేటర్ తలారి వెంకట్రావు, వైస్సార్సీపీ నాయకులు బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి, పోసమ్మ లకు వైద్య ఖర్చులకు రూ 10 వేలు అందజేశారు. పోలీసులు ఉదయం, సాయంత్రం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మైనర్లు బైక్ నడపడడం తో ప్రమా దాలు జరుగుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పీపీ జొన్న కూటి పోసిరాజు, నాయకులు కొమ్మిరెడ్డి పరశురామారావు, తోట రామకృష్ణ, గూడా విజయరాజు, యాళ్ల బాబు రావు, గండి రాంబాబు, బండ్రెడ్డి వెంకటేశ్వరవు పాల్గొన్నారు.

కోడి పందాలస్థావరంపై దాడి

కోళ్లు, నగదు స్వాధీనం - ఐదుగురు అరెస్ట్

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్లపూడి పోలీసులు మండలంలోని అన్నదేవరపేటలో కోడి పందాలు ఆడుతున్నారన్న సమాచారం మేరకు శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 10,600 రూపాయలు స్వాధీనం చేసుకుని, ఐదుగురు వ్యక్తులను, కోళ్లను అదుపులోకి తీసుకున్నారు.

విద్యుత్ షాక్తో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - నల్లజర్ల : మండలంలోని పోతవరం గ్రామానికి చెందిన తాడిచెర్ల హరి బాబు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై మృతి చెందాడు. బాత్రూంలో గీజర్ను ఆన్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సంఘటన స్థలానికి నల్లజర్ల పోలీసులు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తరలించారు.

తుఫాన్ రేషన్ బియ్యం ఇప్పించండి సార్

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : ఇటీవల వచ్చిన తుఫాను కారణంగా నష్టపోయిన చేనేత కార్మికులకు అందిస్తున్న బియ్యాన్ని తనకు అందివాలని శనివారం కొత్తపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు నూలు తెల్లమ్మ అధికారులను కోరుతుంది. చేనేత పనులను చేసుకుంటూ ఒంటరిగా జీవిస్తున్నాను అని చేనేత కార్మికులకు అందిస్తున్న తుఫాను బియ్యాన్ని తనకు అందివ్వాలని ఆ వృద్ధురాలు వాపోయింది. కింద స్థాయి అధికారులు చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన ఫలితం లేదని చాలామందికి చేనేత పనులు లేకపోయినా తుఫాను బియ్యం అందిస్తున్నారని తెలిపింది. తుఫాను సమయంలో పనులు లేక పస్తులు ఉన్నానని ప్రభుత్వం అందిస్తున్న తుఫాను రేషన్ బియ్యం అందే విధంగా చూడాలని అధికారులను ప్రాధేయ పడుతున్నట్లు పేర్కొంది.

నాగులపల్లి సర్పంచ్‌కు షాకాజ్ నోటీసు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : నాగులపల్లి సర్పంచ్ వడిశెట్టి గౌరీరాజేశ్వర్‌కి జిల్లా పంచాయతీ అధికారి వి రవికుమార్ షాకాజ్ నోటీసు జారీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు, ఎలక్ట్రిషన్, ట్యాంక్ ఆపరేటర్‌లకు గడిచిన మూడు నెలల నుండి జీతాలు ఇవ్వకపోవడంతో సెలవులో ఉన్న సెక్రెటరీ విధులకు హాజరై జీతభత్యాలు ఇచ్చేందుకు బిల్లును తయారుచేసి ఆమోదం కోసం సర్పంచ్‌కు అందించిన ట్రాక్టర్ డ్రైవర్‌కు, పంచాయితీకు వివిధ ఖర్చుపెట్టిన వాటికి బిల్లు తయారు చేస్తే ఆమోదిస్తానని తెలిపారని వాస్తవానికి ట్రాక్టర్ డ్రైవర్‌గా ఎవరు లేకపోవడం ట్రాక్టర్ రిపేర్‌లో ఉండడంతో ట్రాక్టర్ డ్రైవర్ మినహా యించి మిగతా సిబ్బందికి జీతాల బిల్లు తయారు చేసి సర్పంచ్ అనుమతి కోసం పంపించగా ట్రాక్టర్ డ్రైవర్ జీతం క్లెయిమ్ చేస్తేనే మిగతా సిబ్బందికి వేతన బిల్లులు ఆమోదిస్తానని తెలపడంతో సర్పంచి సహకారం లేకపోవడం సిబ్బంది జీతాలు వీలు పడకపోవడంతో సర్పంచ్‌గా ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధి అయి ఉండి గ్రామ పరిపాలనకు ఏ విధమైన ఆటంకం కలగకుండా చూడవలసిన సర్పంచ్ విరుద్ధంగా పంచాయితీలో విధులు నిర్వహించకుండా పారిశుద్ధ్య సిబ్బందికి జీతభత్యాలు చెల్లించడంలో విముఖత చూపడమే కాకుండా విధులు నిర్వహించని ట్రాక్టర్ డ్రైవర్కు జీతం రాయవలసిందిగా తెలపడం సాధారణ నిధులను దుర్వినియోగపరుచుటకు చూడటంతో పంచాయతీరాజ్ చట్టం ప్రకారం అధికారం పురస్కరించుకొని చెక్ డ్రాయింగ్‌ను ఎందుకు నిలుపుదల చేయరాదో షాకాజ్ నోటీస్ అందిన ఏడు రోజుల్లోగా సమాధానం సమర్పించవలసిందిగా సర్పంచ్ వడిశెట్టి గౌరీ రాజేశ్వరికి నోటీసు జారీ చేశారు. నిర్ణీత సమయంలో లిఖిత పూర్వక సంజాయిసి జిల్లా పంచాయతీ కార్యాలయానికి అందనియెడల కార్యాలయం నందు లభ్యంగా గల రికార్డు అనుసరించి తదుపరి చర్యలు తీసుకొనుట జరుగుతుందని నోటీసులో పేర్కొన్నారు.

కరాటే మాస్టర్ వీర వెంకటరమణకు డాక్టరేట్

విశాలాంధ్ర - జగ్గంపేట : జగ్గంపేటకు చెందిన కరాటే మాస్టర్ డి ఫిట్నెస్ జిమ్ అధినేత తాండ్రోతు వీర వెంకటరమణకు విశాఖపట్నం పబ్లిక్ లైబ్రరీ వారు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. 1986 నుండి కరాటే మాస్టర్‌గా సేవలందిస్తూ గవర్నమెంట్ హైస్కూల్ నుండి అన్ని స్కూళ్లలో నేర్పిస్తూ జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో కరాటే పోటీల్లో స్టూడెంట్స్ కొన్ని వేల మెడల్స్ సాధించే విధంగా ట్రైనింగ్ ఇచ్చేవారు. 2017 నుండి ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ క్లాసులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఇన్చార్జిగా పనిచేస్తూ వస్తున్నారు. 2001లో జిమ్ కోచ్‌గా పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్ ఫిట్నెస్ కోచింగ్ ఇస్తూ జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పోటీలకు విద్యార్థులను పంపిస్తున్నారు. 2004 నుండి జూడో ఒలంపిక్ గేమ్ కోచింగ్ ఇస్తూ జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో ప్రతి సంవత్సరం 100కు మంది పైగా జూడో పోటీల్లో కోచింగ్ ఇచ్చి స్టూడెంట్స్‌ని పంపిస్తున్నారు. వారు ఎన్నో మెడల్స్ సాధిస్తూ రాష్ట్రంలో ఛాంపియన్‌షిప్ మన జిల్లాకు రావడమే మనకు గర్వకారణం ఆంధ్ర యూనివర్సిటీలో జూడో బోర్డ్ మెంబర్‌గా సేవలందిస్తూ జేఎన్టీయూ యూనివర్సిటీ బోర్డ్ జూడో మెంబర్‌గా నన్నయ యూనివర్సిటీ జూడో బోర్డు మెంబర్‌గా స్పోర్ట్స్, ఫిట్నెస్ కోచింగ్ తీసుకున్న 100 మందికి పైగా ఈయన విద్యార్థులు గవర్నమెంట్ ఉద్యోగాలు సాధించడం జరి గింది. గత 40 సంవత్సరాలుగా ఎటువంటి ఫీజు తీసుకోకుండా ఉచి తంగా కరాటే, జూడో, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ ఉచితంగా నేర్పించి ఎంతోమంది విద్యార్థులు తీర్చిదిద్దిన ఆయన ఇప్పటికే ఎంత మంది వచ్చినా ఉచితంగా శిక్షణ ఇస్తానని వీర వెంకటరమణ తెలియజే స్తు న్నారు. ఆయనకు గౌరవ డాక్టరేట్ రావడం తో ఆయన ఎన్నాళ్లు చేస్తున్న సేవలకు సరైన గౌరవం దక్కిందని ఆయన సన్నిహితులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు అందుకోవాలి

- ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ చిన్నారికి రాష్ట్ర మంత్రి సుభాష్ అభినందనలు

విశాలాంధ్ర - కాట్రేనికోన : అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన గ్రామ చిన్నారి విత్తనాల కుశాల్ నాగ వెంకట్ (8) ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి ఎక్కి రికార్డు సృష్టించడం పట్ల రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హర్షం వ్యక్తం చేశారు. మర్యాదపూర్వకంగా తనను కలిసిన విశాల్ నాగ వెంకట్‌ను, తల్లిదండ్రులను మంత్రి అభినందించారు. అమలాపురం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో మూడో తరగతి చదువుతున్న వెంకట్ ఇటీవల ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించాడని కలెక్టర్ ఆర్ మహేష్‌కుమార్ వెల్లడించడం తెలిసిందే. ఈ చిన్నారి 195 దేశాల పేర్లు వాటి రాజధానుల పేర్లు కేవలం 2 నిమిషాల 59 సెకన్ల 11 మిల్లి సెకన్ల కాలవ్యవధిలో చెప్పి ఇండియా బుక్ ఆఫ్ రికార్డులలో అవార్డు సంపాదించుకున్నాడు. కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ విద్యార్థి, విద్యనభ్యసించిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు సమక్షంలో అవార్డును బహుకరించారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు చేజిక్కించుకొని జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి సుభాష్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ

విశాలాంధ్ర - సామర్లకోట : ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పిపిపి విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు పెద్దాపురం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ దవులూరి దొరబాబు సామర్లకోట 22, 23, 24, 25, 26 వార్డులకు సంబంధించి స్టేషన్ సెంటర్‌లో కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు సురేష్ కుమార్, ఇరుసుమళ్ళ సాయి, రూప, సురేష్, సల్లూరి కళ్యాణ్, కుసుమ, చంటిబాబు, గోపి పాల్గొన్నారు.

మల్లవీరుల పోరాట స్పూర్తితో అడ్డుకొండ భూమిని సాధించుకుందాం

విశాలాంధ్ర - జగ్గంపేట : ఈ నెల 11వ తేదీన జగ్గంపేటలో జరిగే విప్లవ అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామంలో ప్రదర్శన నిర్వ హించారు. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా మల్లిశాల, కే గోపాలపురం మధ్యలో ఉన్న ప్రభుత్వ పోరంబోకు అడ్డుకొండ 585 ఎకరాల భూమిని రెండు గ్రామాల్లో ఉన్న నిరుపేదలకు పంచి పెట్టాలని పోరాటం సాగిస్తూనే ఉన్నాం. కానీ ప్రభు త్వాలు ఎన్ని మారినా ఆ భూమిని పేద ప్రజలకు దక్కనీ యకుండా చూస్తున్నారని ఆయన విమర్శిం చారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కూడా ఈ భూమి లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయాలని ఆలో చిస్తు న్నారని, ఆ ఆలోచన విరమించుకోవాలని ఆయన అన్నారు. ఈ భూమి కోసం అనేక గొడవలు, కేసులు, నిర్బంధాలు పద్దారని, ఇప్పటికీ కూడా కోర్టులు చుట్టూ తిరుగు తూనే ఉన్నారని, ఈ విష యం ఎమ్మెల్యే గుర్తుంచు కోవాలని ఆయన తెలిపారు. ఇండస్ట్రియల్ వద్దు- పంట భూమి ముద్దు అనే నినాదంతో పోరాటం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే నవంబర్ మాసమంతా విప్లవ అమరవీరులు స్మరించుకుంటూ జగ్గం పేటలో 11, కాకినాడలో 15, రంపచోడ వరంలో 22, రాజమండ్రిలో 25, తేదీలలో జరిగే విప్లవ అమరవీరులు సంస్మరణ సభలను ప్రజలు, ప్రజాస్వా మిక వాదులు, రైతులు, కూలీలు పాల్గొని జయ ప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో ఏఐఎఫ్టీయు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్య దర్శి కుంచె అంజిబాబు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘ నాయకులు కర్నాకుల రామలింగేశ్వర రావు, గ్రామ నాయకులు మరుకుర్తి అబ్బులు, అప్పారావు, బోడ పూర్తి అప్పారావు, బోడకుర్తి అన్నారం, ముత్త చంద్రరావు. ఆగంటి అప్పారావు, కుంకునుపూడి శ్రీను పాల్గొన్నారు.

మానవ విలువలు, సమగ్ర అభివృద్ధి స్వచ్ఛంద సంస్థ ఆవిర్భావం

విశాలాంధ్ర - కాకినాడ : సమాజంలో మానవ విలువలు పెంపొందించుట, వ్యక్తి సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా 'ఫౌండేషన్ ఫర్ హ్యూమన్ వాల్యూస్ అండ్ హోలిస్టిక్ డెవలప్మెంట్' సంస్థ ఆవిర్భవించిందని సంస్థ ట్రస్టీలు జనార్దనం, సుబ్బరాజు, శ్రీరామచంద్రమూర్తి, ఉదయభాస్కర్, హరిత ప్రకటించారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మురళీకృష్ణ సంస్థ పరిచయ పత్రాన్ని ఆవిష్కరించారు. ట్రస్ట్ మెంటార్ కామన్వెల్త్ కరీబియన్ యూనివర్సిటీ ఆచార్యులు కె కృష్ణమోహన్ సంస్థ కార్యక్రమాలకు చేదోడువాదోడుగా ఉంటానన్నారు. సమాజంలో నైతిక విలువలు పెంపొందించుట, విద్యార్థులు యువకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లక్ష్యంగా సెమినార్లు, సదస్సులు నిర్వహించి సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి, వ్యక్తి అభివృద్ధికి దోహదం చేసే కార్యక్రమాలను సంస్థ చేపడుతుందన్నారు. ఇందుకోసం వివిధ రంగాలలో నిపుణులైన వారిచే శిక్షణ కార్యక్రమాలు చేపడతామన్నారు. మరింత మందికి శిక్షణ ఇచ్చి వ్యక్తిత్వ వికాస నిపుణులుగా తీర్చిదిద్దుతామన్నారు. జేఎన్టీయు ఆచార్యులు మురళీకృష్ణ, ఆలపాటి శ్రీనివాస్, విశ్రాంత ఆచార్యులు జి అబ్బయ్, ప్రముఖ సైకాలజిస్ట్ డి విజయలక్ష్మి, ఎన్టీయు రాష్ట్ర అధ్యక్షులు ఫ్యాప్టో చైర్మన్ సాయి శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. వివిధ రంగాల ప్రముఖులు, విద్యావేత్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, కవులు, రచయితలు, సామాజికవేత్తలు పాల్గొన్నారు.

వాట్సాప్ వైద్యమా, ఇదేమి దారుణం

విశాలాంధ్ర - సామర్లకోట : పేదలకు కొరకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందించాల్సిన డాక్టర్లు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని పెద్దాపురం వైసీపీ ఇంచార్జ్ దవులూరి దొరబాబు అన్నారు. శుక్రవారం రాత్రి ఉప్పు వారి వీధికి చెందిన మలిరెడ్డి భూచక్రం గుండె నొప్పితో ఆస్పత్రికి వస్తే డ్యూటీలో ఉండవలసిన డాక్టర్ లేక పోవడంతో సిబ్బంది ప్రాథమిక చికిత్స చేసి వాట్సాప్‌లో రిపోర్ట్స్ పెట్టమని ట్రీట్మెంట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. సొంతంగా పెట్టుకున్న ఆస్పత్రిలో పనిచేస్తూ ప్రభుత్వ డ్యూటీని గాలికి వదిలి పేదల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని అన్నారు. డ్యూటీ డాక్టర్ పై జిల్లా కలెక్టర్‌కు, వైద్య అధికారులకు ఫిర్యాదు చేశామని, విధుల్లో ఉన్న డాక్టర్ను సస్పెండ్ చేయాలని అన్నారు.

గణిత అవధాని సాయిరామకృష్ణకు చేయూత అవార్డు

విశాలాంధ్ర - సామర్లకోట: ప్రముఖ గణిత అవధాని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయిరామ కృష్ణను ప్రముఖ సేవా సంస్థ చేయూత ఉత్తమ సేవా పురస్కారం, ఆచార్య దేవో భవ అవార్డ్‌తో సత్కరించింది. శనివారం కాకినాడ అంబేద్కర్ భవన్‌లో చేయూత సేవ సంస్థ 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పలు రంగాల్లో ఉత్తమ సేవలందిస్తున్న వారికి అవార్డులతో సత్కరించింది. ఈ మేరకు విద్యారంగంతో పాటు వివిధ సేవా సంస్థల్లో పాల్గొని తన వంతు సేవలను అందిస్తున్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయిరామ కృష్ణను కార్మిక శాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం దుశ్శాలువా, మెమెం టోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చేయూత రవి, అలీం, చింతా నారాయణ స్వామి, భాషా, ఎంఈఓ బుల్లి కృష్ణవేణి, ప్రముఖ యాంకర్ సుబ్రహ్మణ్యం తదితరులున్నారు.

తక్షణమే మేజర్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టండి



విశాలాంధ్ర - పెద్దాపురం : తక్షణమే మేజర్ డ్రైనేజీ పనులను ప్రారంభించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం సారా వారి వీధిలో అసంపూర్తిగా నిలిచిపోయిన మేజర్ డ్రైనేజీ పనులను ఆయన పరిశీలించారు. పనులు పూర్తిగా నాణ్యతతో జరగాలని, నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు మార్గం డ్రైనేజీ పనుల విషయంలో ఇంజనీరింగ్ అధికారుల అశ్రద్ధ వద్దని పేర్కొన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన పనులను ఆయన పరిశీలించారు. స్థానిక వ్యాపారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల మొంథా తుపాను కారణంగా పనులను తాత్కాలికంగా నిలుపుదల చేశామని, డ్రైనేజీ పనులు పూర్తిగా నాణ్యతతో జరగాలని ఉద్దేశంతో వర్షాలు తగ్గిన తర్వాత మొదలి పెట్టాలనే ఉద్దేశంతో తాత్కాలిక విరామం ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సుధాకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొరుపూరి రాజు, గౌతు శ్రీనివాసరావు, ఎం కృష్ణ, మట్టే శ్రీనివాసరావు, కాపుగంటి కిషోర్, తాళ్లూరి కామేశ్వరరావు, వ్యాపారులు పాల్గొన్నారు.

వాహన దొంగలు అరెస్ట్

విశాలాంధ్ర - పిఠాపురం : 60 లక్షల రూపాయల విలువ చేసే ఆటోలు, మోటార్ సైకిళ్లను దొంగతనం చేసిన ఐదుగురు దొంగలను అరెస్టు చేసి వాహనాలు రికవరీ చేసినట్టు పిఠాపురం సీఐ శ్రీనివాస్ పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. ఇక ఐదుగురు దొంగలను రిమాండ్‌కు పంపినట్లు సిఐ అన్నారు.

సహస్ర విద్యార్థులకు కరాటేలో గోల్డ్ మెడల్

విశాలాంధ్ర - అమలాపురం : సహస్ర ఇంటర్నేషనల్ స్కూల్ విద్యా ర్థులు బసవ మోక్షిత్ సింహ గోల్డ్ మెడల్ లక్ష్మీ దేవి, లింగోలు జయదీప్ వీరేన్ గోల్డ్ మెడల్ దార్లంకు పునీత్ గోల్డ్ మెడల్ ఇన్విటేషనల్ ఓపెన్ ఇం టర్ స్టేట్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పవర్స్ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ వారు నిర్వహించిన కరాటే పోటీలలో వీరు మెడల్స్ సాధించారు. వీరిని సహస్ర ఇంటర్నేషనల్ స్కూల్ సివి రామన్ స్కూల్ డైరెక్టర్ ఆర్ వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ జార్జ్ పీటర్, సివి రామన్ ప్రిన్సిపాల్ కేశవరావు, హెచ్ఎం జి రాజా, కరస్పాండెంట్ ఆర్ సత్య కుమార్, పిఈటి పావని, కరాటే మాస్టర్ శీలం వెంకటరావు వీరిని అభినందించారు.

కంచిపల్లి శ్రీను హత్య కేసులో నిందితుల అరెస్టు



విశాలాంధ్ర - అమలాపురం : కంచిపల్లి శ్రీను హత్య కేసులో అమలాపురం పోలీసులు 8 మంది నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా శనివారం మీడియా సమా వేశంలో తెలి పారు. అమలాపు రానికి చెందిన గంగుమళ్ల కాసుబాబు, అడబాల శంకర్, సలాది రాంబాబు, భాస్కర్ల దుర్గా నాగప్రసాద్, రెడ్డిపల్లికి చెందిన కరాటం నరేష్, వేగివారి పాలెంకు చెందిన ఎర్రంశెట్టి లింగయ్య నాయుడు, శివకోడుకు చెందిన మోరం సత్యనారాయణ, మోరం వీర వెంకట శ్రీనివాస్లను అరెస్టు చేశామని చెప్పారు. మృతుడు శ్రీనివాస్ ముద్దాయిగా ఉన్న కాసు బాబును దూషించి నట్లుగా అప్పటికే అప్పులు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న కాసుబాబు తన పరువుకి ఇబ్బంది కలిగిస్తున్నారని ఉద్దేశంతో ఈ సంఘటన చేసినట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తులో ప్రతిభ చూపిన డిఎస్పి టిఎస్ఆర్కే ప్రసాద్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు వీరబాబు, గజేంద్ర కుమార్, పోలీస్ సిబ్బందిని, ఐటి కోర్ టీం సిబ్బందిని, ఎస్పీ అభినందించారు.

టీడీపీ నాయకుడికి నామన పరామర్శ

విశాలాంధ్ర - పి గన్నవరం : మండలం లోని మగటపల్లి గ్రామా నికి చెందిన టిడిపి సీని యర్ నాయకులు, బొలి శెట్టి నాగభూషణం ఇటీ వల రోడ్డు ప్రమాదంలో గాయపడి పి గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు. నాగభూషణంను పి గన్నవరం టీడీపీ కన్వీనర్ నామన రాంబాబు పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. యోగక్షేమాలు అడిగి తెలుసు కుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. హాస్పిటల్ డైరెక్టర్ సంపద రావు, నామన నాగేష్, గోగి గోపాలకృష్ణ, కలిగితి పళ్లంరాజు, బొంతు రవి వర్మ, బోలిశెట్టి ఏసుబాబు, నామన శ్రీనివాస్, నామన ప్రసాద పాల్గొన్నారు.

జనార్ధన స్వామిని దర్శించుకున్న ఈదల సత్తిబాబు దంపతులు

విశాలాంధ్ర - ఆలమూరు : జిల్లాలోని ఆలమూరులో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత నవ జనార్ధన స్వామి ఆలయంలో ఆలమూరు మండల టీడీపీ అధ్యక్షులు ఈదల సత్తిబాబు దంపతులు స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈదల సత్తిబాబు దంపతులకు ఆలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు ఆలయ అర్చకులు ఖండవల్లి ప్రభాకరా చార్యులు, అంగర సాయి భగవాన్ ఆచార్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఈదల సత్తిబాబు దంపతులు స్వామివారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తిబాబు దంపతులకు పండితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బా రాంబాబు, చిన్నం సుబ్బలక్ష్మి, డి విజయలక్ష్మి, అయినవిల్లి శ్రీనివాస్, దార దుర్గ భవాని, కట్ట శ్రీనివాస్, సబ్బవరపు రావమ్మా తదితరులు పాల్గొన్నారు.

తుఫాను సమయంలో అధికారుల పనితీరు ప్రశంసనీయం

కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మొంథా తుపాను సమయంలో జిల్లా వ్యాప్తంగా అధికార యంత్రాంగం పనితీరు ప్రశంసనీయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం గోదావరి భవన్లో జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్, సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాను సమయంలో ప్రజల్ని అప్రమత్తం చేయడం, పునరావాస కేంద్రాలకు తరలింపు తదితర కార్యక్రమాల్లో అధికార యంత్రాంగం చురుకుగా వ్యవహరించిందన్నారు. గోదావరి డెల్టా ఆధునికీకరణ పనులపై దృష్టి సారించాలన్నారు. జిల్లా అభివృద్ధికి సంబంధించి సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. వాడపల్లి వెంకన్న ఆలయానికి ప్రస్తుతం ఉన్న పోలీస్ భద్రతా సిబ్బంది సంఖ్యను మరింత పెంచాలన్నారు. ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు కోసం భూమిని కేటాయించాలన్నారు. అలాగే కొత్తపేటలో డివిజనల్ కార్యాలయాల కాంప్లెక్స్ నిర్మాణం నిమిత్తం మార్కెట్ యార్డు స్థలాన్ని మంజూరు చేయాలని కోరారు.

ఇన్స్టా గ్రామ్ ద్వారా గంజాయి అమ్మకాలు

6 గురు సభ్యుల ముఠా అరెస్టు

విశాలాంధ్ర - రాజోలు : ఇన్ స్టా గ్రామ్ ద్వారా గ్రూప్ ఏర్పాటు చేసుకుని గంజాయి విక్రయించడంతో పాటు సేవిస్తున్న ఆరుగురు సభ్యుల ముఠాను రాజోలు పోలీసులు అరెస్టు చేసినట్టు శనివారం రాజోలు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేఖ రుల సమావేశంలో సిఐ టివి నరేష్ కుమార్ వెల్ల డించారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఉత్తర్వుల మేరకు కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్ పర్యవేక్షణలో రాజోలు సిఐ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో గంజాయి ముద్దాయిలు రీ-వెజిట్ ప్రోగ్రామ్లో భాగంగా పాత గంజాయి ముద్దాయిలను పోలీస్ స్టేషన్కు పిలిచి కౌన్సిలింగ్ చేస్తున్న తరుణంలో రాజోలు సత్తిరాజు స్వామి వీధిలో ఉంటున్న పాత ముద్దాయి బొండాడ విశాల్ ఇంట్లో గంజాయి ఉన్నట్లు సమాచారం వచ్చింది. రాజోలు ఎస్ఐ రాజేష్ కుమార్ సిబ్బందితో దాడి చేసి గంజాయి వ్యాపారం చేస్తున్న ఆరు గురు ముద్దాయిలతో పాటు అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు రెండు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బొండాడ విశాల్ మలికి పురం మండలం గూడపల్లి పల్లిపాలెంకు చెందిన మామిడిశెట్టి నాగేంద్ర వర్మ నుండి గంజాయి కొని తెచ్చి పేక్ ఇన్ స్టా గ్రామ్ అకౌంట్ క్రియేట్ చేసి కొంత మంది యువకులను సభ్యులుగా చేర్చుకుని గంజాయి వ్యాపారం చేస్తున్నట్లు దర్యాప్తులో తేలిందని సిఐ తెలిపారు. ఈ కేసులో ముద్దాయిలు బొండాడ విశాల్, గూడపల్లికి చెందిన దొంగ లక్ష్మీ నాగ నరసింహారావు, చింతలపల్లికి చెందిన ముత్యాల సూర్య కిరణ్, చిక్కాల రవి తేజ, పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సుదర్శనం లక్ష్మీ మురళీధర్, అంతర్వేదిపాలెంకు చెందిన తోటే జాన్ సుభాకర్లను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు సీఐ నరేష్ కుమార్ తెలిపారు.

కూటమి సర్కార్ సంస్కరణలు

ఏపీ రియల్ ఎస్టేట్లో పెట్టుబడుల వెల్లువ

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రోత్స హించడం కోసం కూటమి ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక నిర్ణ యాలు ఈ రంగానికి నూతన ఉత్తేజాన్ని ఇచ్చాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. భూమి, భవనాల అభివృద్ధి, యాజమాన్యం, నిర్వహ ణకు సంబంధించిన రియల్ ఎస్టేట్ రంగం, గతంలో అనేక అడ్డంకులతో స్తబ్దుగా మారిందని ఆయన అన్నారు. అయితే, కూటమి ప్రభుత్వం ఈ రంగాన్ని గాడిలో పెట్టేందుకు పలు సంస్కరణలను అమలు చేసిందని తెలిపారు. ముఖ్యంగా, వ్యవసాయ భూము లను ఇతర అవసరాల కోసం వినియోగించే దుకు నియంత్రించే ఉద్దేశంతో 2006లో తీసు కొచ్చిన నాలా చట్టం వలన తీవ్ర కాలయాపన జరిగి, ఈ రంగం నిదానించింది. ఈ సమస్యను గుర్తించి న కూటమి ప్రభుత్వం తక్షణమే ఆ చట్టాన్ని రద్దు చేసి, రియల్ ఎస్టేట్ కార్య కలాపాలకు మార్గాన్ని సుగమం చేసింది. నాలా చట్టాన్ని అనుసరించి ఉన్న 9 శాతం పన్నును కేవలం 4 శాతానికి తగ్గించడం ద్వారా బిల్డర్లు, డెవలపర్లకు ఆర్థిక భారా న్ని తగ్గించింది. 'స్పీడు ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో భాగంగా, భవన నిర్మాణం, లేఅవుట్ల అనుమతులకు సంబంధించిన చట్టాలలో కూడా అనుకూల సవరణలు చేశారు. బహుళ అంత స్తుల నిర్మాణంలో నిబంధనలను సరళ తరం చేయడం, డెవలప్మెంట్ అగ్రిమెంట్ చార్జీ లను గతంలో ఉన్న 4 శాతం నుండి 1 శాతానికి పరిమితం చేయడం వంటి చర్యలు రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగానికి ఊపిరి పోశాయి. ఈ సంస్కరణల ఫలితంగా, రాష్ట్రంలో అమ్మకాలు, కొనుగోళ్లలో ఏకంగా 35శాతం పెరుగుదల నమోదైందని డాక్టర్ చప్పిడి తెలిపారు. ఈ రంగం రాష్ట్ర ఆదాయంలో 10.5 శాతం వృద్ధిని సాధించడం విశేషం. ఎన్నారైలు కూడా ఈ రంగంపై ఆసక్తి చూపుతుండటంతో పెట్టుబడులు పెరిగే అవకాశం ఉంది. భూ వినియోగ మార్పు కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికి కేవలం 45 రోజుల్లోపు అనుమతులు లభించేలా ఏర్పాట్లు చేయడం వలన ప్రాజెక్టుల ప్రారంభం వేగవంతమవుతుంది. కాబట్టి, ఇల్లు కొనుగోలు చేయాల నుకునే సామాన్య ప్రజలు, స్థిరాస్తి వ్యాపారం చేయాల నుకునే డెవలపర్లు ఈ సానుకూల వాతావరణాన్ని ఉపయోగించుకోవచ్చని డాక్టర్ సూచించారు.

అమ్మ పేరుతో సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండలంలో ర్యాలి గ్రామానికి చెందిన ప్రముఖ ఇంద్రజాలకుడు డాక్టర్ శ్యామ్ జాదుగర్ తల్లి నాగ వీరమణి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక అన్నపూర్ణ డే కేర్ హోమ్లో విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలి పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన పది మంది పేద చిన్నారులకు ఒక్కొక్కరికి రూ. 1500 చొప్పున స్కాలర్షిప్లు అందజేశారు. అదేవిధంగా సుమారు 50 మంది వృద్ధులకు పళ్ళు, బిపి, షుగర్, బి-కాంప్లెక్స్ మందులను పంపిణీ చేశారు. సైకిల్పై చిరు వ్యాపారం చేసే ఇద్దరికి పెద్ద గొడుగులు అందజేయడం ద్వారా సాయం చేశారు. తదుపరి, 100 మంది వలస కూలీలకు భోజన పొట్లాలు పంపిణీ చేసి, మానవతా దృక్పథాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సూర్య చంద్ర రావు, మోహిత్ కృష్ణ, సాయి సీత, శ్రీకాంత్, తేజశ్రీ, ఉప్పుగంటి శ్రీధర్, కుమార లక్ష్మి, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా స్కాలర్షిప్నకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : విద్యార్థులలో ప్రతిభ ఉండి ఆర్థికంగా వెనకబడి ప్రభుత్వ, ఇతర ఆర్థిక సహాయం లభించని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు అందించాలని ఉద్దేశంతో, అమెరికాలో స్థిరపడిన ఎన్నారై చెక్కపల్లి రమేష్ ట్రస్టీగా 2012-2013 సంవత్సరం నుండి ప్రతిభ స్కాలర్షిప్ ట్రస్టును ప్రారంభించిన సంగతి తెలిసిందే. అయితే 2025-2026 సంవత్సరంలో ఐఐటి, నీట్, జేఈఈ, మెడిసిన్, ఇంజనీరింగ్ కోర్సుల్లో జాయిన్ అగుటకు ఎంసెట్లో 10వేల లోపు ర్యాంక్ సాధించి, ఆర్థికంగా బాగా వెనుకబడిన విద్యార్థులలో ఒక్కొక్కరిని ఎంపిక చేసి, ట్రస్ట్ ద్వారా ఉపకార వేతనం అందజేస్తారు. తదుపరి సంవత్సరం కూడా అదే ప్రతి కనబరిస్తే ప్రతి సంవత్సరం ఆకోర్స్ చివరి వరకు ఉపకార వేతనం అందజేయబడుతుంది. దరఖాస్తులను ఈ కింది తెలిపిన ఫోన్ నెంబర్ల నుండి వాట్సప్ ద్వారా పొందవచ్చు. పూర్తి చేసిన దరఖాస్తులను వరుపుల తమ్మయ్య బాబు, శ్రీ గణపతి వెంకట సాయి బ్యాంకర్స్, ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా, ఏలేశ్వరం-533429. అనే చిరునామాకు పంపించాలని ట్రస్ట్ కార్యదర్శి ఎండి ఇబ్రహీం ఖాన్, వివిఎస్ఆర్ గోపాల్, వివివిఎస్ఎస్ఆర్ మూర్తిలు తెలియజేశారు. దరఖాస్తులను ఈ క్రింది లింకు ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చన్నారు. https://acrobat.adobe. com/id/urn:aaid:sc:AP: 508599ఎ8-1947-4ముఖు-9ట64-159656557786. ఇతర వివరములకు 9949422468, 8555870079, 9948417174, 9951367872. నెంబర్లకు సంప్రదించాలని వారు కోరారు. అలాగే దరఖాస్తులకు చివరి ఈనెల 30వతేదీ వరకని వారు తెలిపారు.

గొల్లపల్లి సూర్యారావుకు పరామర్శ

విశాలాంధ్ర - అమలాపురం : అమలా పురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి సూర్యారావును శనివారం అమలాపురం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెండు రమేష్ బాబు, కందికట్ల వెంకటేశ్వరరావు, పమ్మి తాతాజీ తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఏఐతో నేరాల నియంత్రణ

డిఐజి అశోక్ కుమార్

విశాలాంధ్ర -నూజివీడు : ఏలూరు జిల్లా పరిధిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టినట్లు ఏలూరు రేంజ్ డిఐజి అశోక్ కుమార్ తెలిపారు. శనివారం నూజివీడు డిఎస్పి కార్యాలయం నూజివీడు రూరల్ సిఐ కార్యాలయాలను ఆయన సాధారణ తనిఖీల్లో భాగంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఏఐ టెక్నాలజీని ఉపయోగించుకుని నేరాల నియంత్రణకు చర్యలు చేప డు తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఐదువేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పూర్తి నిఘా కొన సాగిస్తున్నామన్నారు. నూజివీడు డివిజన్ సర్కిల్ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటును మరింత వేగవంతం చేయాలన్నారు ప్రధానంగా దుకాణాల సముదాయాలు, అపార్ట్మెంట్లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్య లు చేపట్టాలన్నారు. పోక్సో కేసుల్లో విచారణ వేగవంతం చేసి త్వరిత గతిన శిక్షలు పడేలా చర్యలు చేపడుతున్నామన్నారు. గంజాయి కేసులు బాగా తగ్గా యని గతంలో నేరస్తులపై నిఘా ఉంచి నేర నియంత్రణకు చర్యలు చేపట్టామన్నారు.

సఖి సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర - భీమవరం : మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం, సమాజం బాగుంటుందని పట్టణంలోని స్వయం సహాయక సంఘాల మహిళలు సఖి సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు శనివారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో కలెక్టర్, భీమవరం ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కుటుంబ శ్రేయస్సు అని, స్వయం సహాయక సంఘాల మహిళల శారీరక, మానసిక, పోషకాహార ఆరోగ్యాన్ని కాపాడి, వారి ఆర్థిక సుస్థిరత సాధించడమే సఖి సురక్ష కార్యక్రమం ప్రధాన లక్ష్యం అన్నారు. ఇప్పటికే తాడేపల్లిగూడెంలోని కౌన్సిల్ భవనం మెప్మా విభాగంలో మెడికల్ క్యాంపు నిర్వహించినట్టు తెలిపారు. నేడు భీమవరంలోని పురపాలక కార్యాలయం ఆవరణలో, రెండో పట్టణంలోని 37వ వార్డు మున్సిపల్ కమ్యూనిటీ హాలు పురపాలక పాఠశాలలో, తణుకు రైల్వే స్టేషన్ దగ్గర రోటరీ క్లబ్ లో నిర్వహించడం జరుగుచున్నదని తెలిపారు. 9న పాలకొల్లులోని మెప్మా విభాగం 22వ వార్డులోని కొత్తపేట అర్బన్ కమ్యూనిటీ హాలులో, 11న నరసాపురంలోని మెప్మా భవ నంలో వైద్య శిబిరాలు ఏర్పాటుకు చర్యలు తీసు కోన్నట్టు కలెక్టర్ అన్నారు. ఈ వైద్య శిబిరాలు ద్వారా దీర్ఘకాలిక వ్యాధులు, రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, కొలెస్ట్రాల్, గుండె జబ్బుల ప్రమాదం, పోషకాహార లోపాలు, రక్త హీనత, విటమిన్ లోపం, ప్రొటీన్ లోపం, రొమ్ము, గర్భాశయం, నోటి కాన్సర్ ముందస్తు గుర్తింపు, డిప్రెషన్, ఆందోళన, ఒత్తిడి, కౌన్సిలింగ్ అవసరాలకు సూచనలు, అవసరమైతే ల్యాబ్ పరీక్షలు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రా రెడ్డి, మెప్మా పీడీ హెబ్సిబా, తహసీల్దార్ రావి రాంబాబు, కలెక్టరేట్ పరిపాలనాధికారి, ఈ - వైద్య సంస్థ ప్రముఖ వైద్యులు సురేంద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో భార్యపై హత్యాయత్నం, భర్త ఆత్మహత్య

- అనాథలుగా మిగిలిన ఇద్దరు పిల్లలు
- ఇంద్రపాలెం, కోరంగి ఎస్సైలు కేసు దర్యాప్తు

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : దంపతుల మధ్య తలెత్తిన కుటుంబ కలహాల కారణంగా ఏర్పడ్డ వివాదం చివరకు భార్యపై హత్యాయత్నం, ఆపై భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇది. దీంతో వారిద్దరికీ చెందిన కుమా రుడు, కుమార్తె అనాథలుగా మిగిలారు. ఈ హృదయ విధారక ఘటన ఒకవక్క కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం డ్రైవర్స్ కాలనీలో చోటు చేసుకోగా..మరోపక్క కాకినాడ జిల్లా కాకి నాడ రూరల్ పోలీసు సర్కిల్ కోరంగి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. భార్య డ్రైవర్స్ కాలనీలో హత్యాయత్నానికి గురికాగా, భర్త తాళ్లరేవు మండ లం పటవల గ్రామ శివారులో ఆత్మహత్య చేసుకు న్నాడు. దీనికి సంబంధించి కాకినాడ రూరల్ సర్కిల్ పరిధిలోని ఇంద్రపాలెం ఎస్సై వీరబాబు, కోరంగి ఎస్సై పి సత్యనారాయణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ ఘటనలో భార్య చీపురుపల్లి దేవి తీవ్ర గాయాల పాలై కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుండగా.. ఆమె భర్త చీపురుపల్లి రాజేష్ (38) ఆత్మహత్యకు పాల్పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న కోరంగి ఎస్సై కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి మృతదేహాన్ని తరలించారు. బార్బర్ వృత్తి చేసుకుం టున్న రాజేష్ భార్యాపిల్లలతో కర్ణాటకలో ఉంటు న్నాడు. అయితే ఇటీవల దీపావళి సందర్భంగా రాజేష్ స్వగ్రామమైన కాజులూరు మండలం శీల గ్రామానికి వచ్చారు. రాజేష్ భార్య దేవి కాకినాడ రూరల్ మండలం డ్రైవర్స్ కాలనీకి వాళ్ల పుట్టింటికి వెళ్లగా శుక్రవారం సాయంత్రం వీరిద్దరి మధ్య కుటుంబ కలహాలు ఎక్కువ అవ్వ డంతో న్యాయ వాది ద్వారా సమస్యను పరిష్కరిం చుకునేందుకు ప్రయత్నించి అనంతరం చాకుతో భార్య దేవిని భర్త రాజేష్ తీవ్రంగా గాయపరిచి వారి ఇద్దరి పిల్లలను తీసుకుని రాజేష్ స్వగ్రామమైన శీల వెళుతూ పటవల గ్రామ పంచాయతీ పరిధిలోని మం జేరు రోడ్డు సమీపంలో తనతో పాటు తెచ్చుకున్న పాయిజన్ తీసుకుని, భార్యపై దాడి చేసిన కత్తితో అతను పీక కోసుకుని పిల్లలను అక్కడే వదిలేసి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం కోరంగి ఎస్ఐ పి సత్యనారాయణకు సమాచారం రాగా ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురికి తరలిం చారు. దీనిపై కోరింగ ఎస్సై సత్యనారాయణ కేసు దర్యాప్తు చేపట్టారు. ఇది లా ఉండగా కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామ పంచాయతీ పరిధిలోని డ్రైవర్స్ కాలనీ వద్ద హత్యాయత్నానికి గురైన దేవి తీవ్ర గాయాల పాలవడంతో ఆమెను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతుంది. దీని పై ఇంద్రపాలెం ఎస్సై వీరబాబు కేసు దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగాని ఉందని ఇంద్రపాలెం ఎస్సై వీరబాబు తెలిపారు.

ఉపాధ్యాయులకు జిపిఎఫ్ సౌకర్యానికి ఉత్తర్వులు జారీ చేయాలి

పాఠశాలలను సందర్శించిన ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు

విశాలాంధ్ర - కాకినాడ : ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు మరియు ఫ్యాప్టో చైర్మన్ లంకలపల్లి సాయి శ్రీనివాస్ కాకినాడ కార్పొరేషన్ పరిధిలోని గాంధీ మున్సిపల్ హైస్కూల్, సాలిపేట మున్సిపల్ హైస్కూల్, ఆనంద భారతి మున్సిపల్ హైస్కూల్, అన్నమ్మ ట్యాంక్ గాటి మున్సిపల్ హైస్కూల్, చర్చ్ స్క్వేర్ గర్ల్స్ మున్సిపల్ హైస్కూల్, పరదేశమ్మ పేట మున్సిపల్ హైస్కూల్లను సందర్శించి మున్సిపల్ ఉపాధ్యాయులకు జిపిఎఫ్ సౌకర్యాన్ని వర్తింపజేస్తూ ఉత్తర్వులు విడుదల చేయాలని, అర్బన్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టులు మంజూరు చేయాలని, మున్సిపల్ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని, 11వ పిఆర్సి బకాయిలు వివిధ ఆర్థిక బకాయిలు చెల్లించడానికి రోడ్ మ్యాప్ను విడుదల చేయాలని, 12వ పిఆర్సి కమిటీని నియమించి వెంటనే ఉత్తర్వులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇస్తూ సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఎస్టియు ఇప్పటికే రివ్యూ పిటిషన్ వేశామనీ, ఎస్టియు సీనియర్ నాయకులు పి సుబ్బరాజు, ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి సత్యనారాయణ రాజు, ఎస్టియు రాష్ట్ర నాయకులు ఎవ్ఎస్ఎస్ వెంకటేశ్వరరావు, కాకినాడ పట్టణ శాఖ ఎస్టియు నాయకులు మహేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ట్రావెల్ బస్సుల రికార్డులు తనిఖీ

డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించిన సీఐ, ఎస్సైలు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు కార్యక్ర మంలో భాగంగా పోలీసు శాఖ విస్తృత తనిఖీలు చేపట్టింది. ఈ క్రమంలో ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ పరిధిలోని జాతీయ రహదారి పై ప్రత్తిపాడు సీఐ సూర్య అప్పారావు, ఎస్సై లక్ష్మీకాంతం పర్యవేక్షణలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. హైవేపై ప్రయాణిస్తున్న వివిధ ట్రావెల్ బస్సులను ఆపి రిజిస్ట్రేషన్ పత్రాలను, డ్రైవర్ల లైసెన్సులు, ఇతర రికార్డులను పరిశీలిం చారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కూడా నిర్వహించారు. ప్రజల ప్రాణ రక్షణ కోసం ఇటువంటి తనిఖీలు నిరంతరంగా ఈ తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు తెలియజేశారు.

పోలవరం నిర్వాసితులను మోసం చేయడం దారుణం

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులను రాష్ట్ర ప్రభుత్వమే మోసగించడం దారుణమని, సగం ప్యాకేజీ మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకునేలా చేస్తున్న వ్యవహారంపై రాష్ట్రపతికి, గవర్నర్కు లేఖలు సమర్పిస్తామని ఆదివాసీ మహాసభ న్యాయ సలహా దారు అయినాపురపు సూర్యనారా యణ వెల్లడిం చారు. సగం ఆర్ అండ్ ప్యాకేజీ చెల్లించారనే ఆం దోళనతో ఉన్న నిర్వాసితుల ఫిర్యాదులు స్వీకరించేందుకు హైకోర్టు సిట్టింగ్ జడ్జితో కమిటీ వేయా లని డిమాండ్ చేసారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు 2014 జనవరి 1వ తేదీ నుండి అమలులోకి వచ్చిన కొత్త భూసేకరణ చట్ట ప్రకారం రూ.6 లక్షల 86 వేలు, ఎస్సీ, ఎస్టీలకు, ఇతర కులస్తులకు రూ.6 లక్షల 36, వేలు చెల్లించాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్యాకేజీ పెంచితే ఒక్కొక్క నిర్వాసితుడికి 11 లక్షల 80 వేలు, ఎస్టీలు అటవీ ఉత్పత్తుల కోల్పోతున్నందున పీసా చట్టం ప్రకారం ఒక్కొక్కరికి 2 లక్షలు అదనంగా కలిపి 13 లక్షల 80 వేలు చెల్లించాల్సి ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ కుల స్థులకు ఆర్థికంగా నష్టం కలిగేలా వ్యవహరించడం కూడా ఎస్సీ, ఎస్టీ చట్ట ప్రకారం నేరమేనని 2016 సవరణ చట్టంలో ఉందన్నారు. 2018 సవరణ చట్టం ద్వారా సెక్షన్ 18ఏ చేర్చారన్నారు. ఈ సెక్షన్ ప్రకారం ప్రభుత్వ అధికారులపై బాధితులు ఫిర్యాదు చేస్తే విచారణ జరుపకుండానే ఎఫ్.ఐ. ఆర్. నమోదవుతుందని, అధికారులు ఎస్సీ, ఎస్టీ లకు చెల్లించే ఆర్థిక విషయాలలో చట్ట ప్రకారం వ్యవహరించాలని లేకుంటే నేరస్థులవుతారని ఆది వాసీ మహాసభ తరపున హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో ఎంఒయు కుదుర్చుకుని పనులు చేపట్టాల్సి వున్నా ఇంతవరకు ఆ ఊసే ఎత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. గిరిజ నులు, ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయంపై ఆదివాసీ మహాసభ తరపున పోరాటం సాగిస్తామని స్పష్టం చేసారు. సమావేశంలో మహాసభ నాయ కులు మిడియం వెంకటస్వామి, అరగంటి వీరభద్రా రెడ్డి, మిడియం వెంకటేష్, గిన్నెపల్లి వెంకటరెడ్డి, సరియం విజయ రత్నకుమార్, జక్కుల పాండ వులు, అరగంటి నాగిరెడ్డి, తాళ్లూరి రామిరెడ్డి, న్యాయవాది చిలకమర్తి వెంకటరత్నం పాల్గొన్నారు.

కోరమండల్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : రమణయ్యపేట ఏపీ ఐఐసీ కాలనీ అడబాల ట్రస్ట్ కార్యాలయంలో కోరమండల్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తు లకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షురాలు గౌరీ మాట్లాడుతూ ఉన్నంతలోనే మన ఖర్చులు తగ్గించుకుని ఆపదలో ఉన్న వారి అవసరాలు తీర్చగలిగితే అంతకు మించిన ధర్మం మరొ కటి ఉండదన్నారు. ఆ దిశగానే తమ మహిళా సంఘం ప్రతినెల ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు అందజేస్తుందన్నారు. సంఘ సభ్యురాలు కవిత మాట్లాడుతూ ప్రతిఫలాపేక్ష లేకుండా పరులకు సహాయం చేయడమే దానగుణమన్నారు. సమాజానికి ఏదైనా సేవ చేయాలనే సంకల్పంతో తమ సంఘ సభ్యులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి మల్లీశ్వరి, కోశాధికారి శ్రీదేవి, సభ్యురాలు లక్ష్మీ సృజన, విజ యలక్ష్మి, ప్రవీణ, మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారా యణ రాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రేలంగి బాపిరాజు పాల్గొన్నారు.

సంఘసంస్కర్త భక్త కనకదాస్

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : హరిదాస సాధువు అయిన కనకదాస్ సంగీతకారుడు, కవియే గాక సంఘ సంస్కర్త అని విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకా యల వెంకటేశ్వరరావు పేర్కొ న్నారు. రమణయ్యపేటలో అడ బాల ట్రస్ట్ ఆధ్వర్యంలో కనకదాసు జయంతి ఘనంగా జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక సంగీత స్వరకర్త అయిన కనకదాస్ కన్నడ భాషలో కీర్తనలు, రచనల ద్వారా సమానత్వం, ప్రేమ, భక్తి సిద్ధాంతా లను ప్రచారం చేశారన్నారు. దేవర నామాలు అని పిలువబడే ఆయన రచ నలు తరతరాలకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిందని వెంకటేశ్వరరావు తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ అధికారి సిహెచ్ వెంకట్రావు, అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు, బుద్ధ రాజు సత్యనారాయణ రాజు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆది దంపతులకు లక్ష బిల్వార్చన

విశాలాంధ్ర - ఆలమూరు : సంవత్సరంలో వచ్చే అన్ని నెలల్లోకి కార్తీక మాసం అత్యంత పవిత్ర మైనది. ఈ మాసం అంతా శివుడికి అత్యంత ప్రీతి కరం. బ్రహ్మీముహూర్తాన పుణ్యస్నానాలు చేసి శివ ధ్యానంతో పరమశివుని అనుగ్రహం కోసం రుద్రా భిషేకం చేయించి నియమాలు పాటిస్తారు. పరమశి వుడికి ప్రీతిపాత్రమైన శివపంచాక్షరి నామాన్ని జపిస్తూ.. ఓం నమశివాయ అంటూ..వందలాది మంది భక్త జనం ఆధ్యాత్మిక భావనలో మునికి తేలారు. కార్తీక మాసోత్సవ ప్రత్యేక పూజల్లో భాగంగా ఆలమూరు మండలం మడికిలో వేంచేసియున్న శ్రీ బాలా త్రిపురసుందరి దేవి సమేత శ్రీ సోమేశ్వర స్వామి వారి ఆలయంలో స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సర కార్తీక బహుళ తదియ సందర్భంగా శనివారం ఆలయ ప్రధాన అర్చకులు, శైవాగమ పండితులు కాళ్లకూరి కామేశ్వర శర్మ, అయ్యలూరి బ్రహ్మన్న ఆధ్వర్యంలో లక్ష మారేడు బిల్వార్చన భక్తుల మధ్య అత్యంత ఘనంగా జరిగింది. ఉదయం భూతబలి, ఆలయ ప్రదక్షిణ, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనము, పంచగవ్యము, మహన్యాస పారాయణ, శ్రీ స్వామివారికి విశేష ద్రవ్యములలో ఏకాదశ రుద్రాభిషేకము. లక్ష పత్రి పూజ, అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, అగ్ని ప్రతిష్ఠాపన, రుద్ర, శ్రీసూక్త నవగ్రహ మూల మంత్రహోమములు, మహాపూర్ణాహుతి జ్యోతిర్లింగార్చన శ్రీ స్వామివారికి శాంతి కళ్యాణము నీరాజన మంత్ర పుష్పములు, మహదాశీర్వచనము నిర్వహించారు. సాయంత్రం పంచ నక్షత్ర కర్పూర హారతులను ఆ ఆదిదంపతులకు ఇచ్చారు. దేదీప్య మాన శోభిత స్వామిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంఎస్ఆర్ కృష్ణ ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు పరామర్శ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం సోమవరం గ్రామ జాతీయ రహదారి పై జరిగిన ఘటనలో మృతి చెందిన కుటుంబాలను ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జగ్గంపేట నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్, మాజీ మంత్రి తోట నరసింహం, మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, ప్రత్తిపాడు వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు, అలాగే పిసిసి మెంబర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ధర్మాలకోట శ్రీనులు తదితరులు వేరువేరుగా మృతుల కుటుంబాలను పరామర్శించారు. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే ఏలేశ్వరం పట్టణానికి చెందిన కాకడ రాజు కుటుంబ సభ్యులను ముద్రగడ గిరిబాబు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 50 లక్షల రూపాయలు, ఒక ఎకరం పొలం, ఇంటికో ఒక ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాకాడ రాజు కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండేవారని వారికి ఆరుగురు పిల్లలు ఉన్నారని వారి కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోయారని వారిని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని గిరిబాబు అన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు సామంతుల కుమార్, కోరాడ ప్రసాద్, గుడాల వెంకటరత్నం, పినిశెట్టి ప్రకాష్, శేరు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పామును పట్టుకుని ప్లాస్టిక్ డబ్బాలో

విశాలాంధ్ర - ఆలమూరు : ఇటీవల జరిగిన నాగుల చవితికి పాములకు పాలుపోసి పూజించ దానికి పుట్టల చుట్టూ భక్తులు తిరిగిన విషయం తెలిసిందే. అయితే పాము కనబడితే చాలా మంది భయంతో పారిపోతారు. కొందరు దాన్ని కొట్టి చంపే వరకు వదిలిపెట్టరు. ఇంకొందరు పామును కొట్టడాన్ని చూసి ఆనందిస్తుంటారు. అయితే అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంకకు చెందిన బందారు చిన్న అనే జనసైనికుడు మాత్రం పాముల రక్షణకు పాటుపడుతుంటాడు. పాములు ప్రాణాలతో స్వేచ్ఛగా జీవించాలని వాదిస్తూ ఉంటాడు. శుక్రవారం రాత్రి చెముడులంక బ్రాహ్మణ సత్యం ఇంటికి త్రాసు పాము వచ్చింది. అందరూ భయపడి పోయి కర్రలతో కొట్టి చంపడానికి సిద్ధపడ్డారు. సమాచారం తెలుసుకున్న చిన్న ఆ పాము చాకచక్యంగా పట్టుకుని ఒక ప్లాస్టిక్ డబ్బాలో ఉంచాడు.అనంతరం దానిని గ్రామ శివారులో విడిచిపెట్టాడు. ఇలా చెముడులంక ప్రాంతంలో పది పాములను పట్టుకుని రక్షించాడు. ఇటీవలనే తన వాటర్ సర్వీసింగ్ సెంటర్ సమీపంలో ఐదు అడుగులు పొడవు ఉన్న పాము వలలో చిక్కుకుంది. కాలువలో ముళ్ళకంచెల మధ్యనుండి బయటపడలేక ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుంది. అది గమనించిన చిన్న అతి కష్టం మీద కాలువ లోంచి పామును బయటకు తీసి కత్తిరితో కష్టపడి వలను కత్తిరించి ఆ పామును కాలువలోకి విడిచిపెట్టాడు.

భక్తజనసంద్రంగా వాడపల్లి దివ్య క్షేత్రం

- వెంకన్న దర్శనం కోసం పోటెత్తిన భక్తులు
- గోవింద నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కలియుగ వైకుంఠం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారికి శని వారం భక్తులు నీరాజ నాలు సమర్పించారు. ఉదయం వేకువజామునే సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి నీరాజనం, మంత్ర పుష్పం తదితర పూజా కార్య క్రమాలు అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించి తనం తరం భక్తు లకు దర్శనాలు కల్పించారు. రాష్ట్ర నలు మూల నుండి కాలినడకన వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. వచ్చిన భక్తు లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా దేవ స్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు ఏర్పాటును పూర్తి చేసి పర్యవేక్షించారు. ప్రసాదం వితరణ కౌం టర్ల వద్ద పట్టే సమయంను అడిగి తెలుసు కుంటున్న దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, మజ్జిగ, ప్రసాద వితరణ, అన్నదానం నిర్వహించారు. ఆర్టీసీ అధికా రులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా వివిధ రాష్ట్రాల నుండి ప్రత్యేక బస్సులు నడిపారు. ఆలయంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో దేవ స్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, సూపరింటెంట్ రాంబాబు వర్మ, రాపాక శ్రీనివాస్, ఆలయ సిబ్బంది, గ్రామ స్తులు, వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సిఐ విద్యా సాగర్, ఎస్ఐ ఎస్ రాము తన సిబ్బందితో ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

కార్తీక పూజలు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి శిరిడి సాయినాథ్ ఆల యంలో కార్తీక మాసం సంద ర్భంగా 108 ఒత్తులు తో కార్తీక దీపం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆలయం ప్రధాన అర్చ కులు అగ్నిహోత్రవం సత్యనారాయణ చార్యులు మాట్లాడుతూ కార్తీక మాసం లో ప్రతిరోజు నువ్వుల నూనెతో దీపాలు వెలిగిస్తే ఎంతో పుణ్యఫలం లభిస్తుం దని అన్నారు. గేలం వెంకటేశ్వరరావు ఉమాదేవి దంపతులు పిన్నమనేని పాపారావు వీర వెంకట పద్మావతి దంపతులు సాయిబాబాకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి కార్తీక దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో గుడ్ల వెంకటేశ్వరరావు కొండపల్లి సత్యనారాయణ భక్తులు పాల్గొన్నారు.

ఆటోలు, మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడిన నిందితులు అరెస్ట్

- ఐదుగురు నిందితులు అరెస్టు
- రూ.60 లక్షల విలువైన వాహనాల స్వాధీనం

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో చోరీకి గురైన రూ.60 లక్షల విలువైన ఆటోలు, మోటారు సైకిళ్లను శనివారం రికవరీ చేశారు. కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, ఏలూరు, అనకాపల్లి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 40 చోరీ కేసులు నమోదవ్వగా, అందులో 18 ఆటో చోరీ, 22 మోటారు సైకిళ్ల చోరీ కేసులు ఉన్నాయి. కాకినాడ ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు ఈ చోరీ కేసులకు సంబంధించి ఐదుగురు నిందితులను డీఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్, పీఠాపురం ఇన్‌స్పెక్టర్ జీ శ్రీనివాస్‌తో కూడిన ప్రత్యేక బృందం అరెస్ట్ చేసింది. వారి నుంచి 40 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన నిందిఉతలలో పెమ్మాడి అశీర్వాదం, పెందుర్తి లోవరాజు, కొల్లి దుర్గా ప్రసాద్, కాలకృష్ణ అర్జున్, కనుమూరి గణేష్ ఉన్నట్లు ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. ఈ కేసులను ఛేదించడంలో కీలకపాత్ర పోషించిన డీఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్, పీఠాపురం ఇన్‌స్పెక్టర్ జీ శ్రీనివాస్ ఎస్సైలు వినయ్ ప్రతాప్, మణికుమార్ ఇతర సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

కోర్టు సముదాయంలో చెస్ పోటీలు

విశాలాంధ్ర-విజయవాడ: ది ఏపీ బార్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి న్యాయవాదులు క్యారమ్స్, చెస్ పోటీలు కోర్టు సముదాయంలో రెండు రోజులు పాటు జరగనున్నాయి. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాన వేంద్ర నాథ్ రాయ్, కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి గుట్టల గోపి, రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఏ సత్యానంద శనివారం రిబ్బన్ కట్ చేసిన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మానవేంద్ర నాథ్ రాయ్ మాట్లాడుతూ కోర్టు సముదా యంలో జడ్జిగా పనిచేసినప్పుడే నూతన కోర్టు సముదా యానికి పునాది పడిందన్నారు. బెజవాడ బార్‌కు దేశంలో ప్రత్యేక స్థానం ఉందని ఎంతోమంది న్యాయ వాదులు ఇక్కడ నుండే వచ్చారని తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తి హోదాలో ఈ బార్‌కు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఏపీ రాష్ట్ర బార్ ఫెడరేషన్ జాయింట్ సెక్రటరీ కే సీతారాం మాట్లాడుతూ బార్ ఫెడరేషన్ తరపున ఈ పోటీలు నిర్వహించడం న్యాయవాదుల ఐక్యతను చూపించారని కొనియాడారు.